ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Reed. No. H/SD-6

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఉదయం •

ఎడిటర్ : గోరాశాస్త్రి

113178

నంపుటి : 14 సంచిక 266 • సికింద్రాబాద్ 3—7—1974 బుధవారం • 4 పేజీలు : 18 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	6-40	6-00	6-80
మూడు నెలలకు	18-20	18-00	19-30
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 86, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3 (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

బ్యాలెన్స్	249 సెం. మీ సరకు సెం. మీ.	18 4.40
కంటాక్ట్	260 సెం. మీ 12 సెంటీ	3.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ ఆర్డినరీ సాధారణ సెం. మీ.		4.40
క్లాసిఫైడ్స్	క్యాలమ్	38.00
కంట్రాక్టు	120 క్లాసిఫైడ్స్ 12 సెంటీ	27.50

(పర్సెంటు 20% అదనం)
వివరాలకు అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

చర్చలుజరిగేవరకూ నాగార్జునసాగర్‌కు ప్రత్యేక సహాయంపై వాగ్దానం కష్టం

ఉపముఖ్యమంత్రి పదవికై పి. రంగారెడ్డి, బసిరెడ్డి ప్రయత్నాలు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, జూలై 2

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పదవికి పోటీ నిర్వాణం నిదాన సభాస్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి, పరిశ్రమల శాఖమంత్రి శ్రీ పి. బసిరెడ్డి పోటీపడుతున్నారని ఢిల్లీలో రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఆలోచనా ధోరణి శ్రీ బసిరెడ్డికి అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తున్నది. అయితే శ్రీ బసిరెడ్డి ఆరోగ్యపరిస్థితి రీత్యా, ఆయన ఉపముఖ్యమంత్రి పదవి బాధ్యతలు మోయగలరా అనే అనుమానాలు లేకపోలేదు.

రాష్ట్రపతి ఎన్నిక జరిగినతర్వాత అధిష్ఠానవర్గం ఈ సమస్యను పరిశీలించ కలదని తెలుస్తున్నది.

రాష్ట్రమంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిర్ణయించుకున్నప్పుడు మాత్రమే ఈ విషయంగురించి యోచిస్తారు.

రాష్ట్ర మంత్రివర్గంలో ఎంత మందికి స్థానం కల్పిస్తారనే అంశంపై ఇప్పుడిప్పుడే చెప్పడానికి సాధ్యంకాదు.

నగర పత్రికాగోష్ఠిలో కేంద్రమంత్రి పంత్ ప్రకటన

హైదరాబాద్, జూలై 2 (పి. టి. ఐ)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద కాలువల నిర్మాణం పని త్వరితగతి చేయడానికి కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయానికి సంబంధించి తాను వాగ్దానం చేయడం కష్టమని కేంద్ర జలసేవల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి కె. సి. పంత్ అన్నారు.

బహుళోద్దేశ్యమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి వర్తమాన అనంతరం నేడు విలేకరి పత్రికా విలేకరులు గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

ఆ విషయంపై ముఖ్యమంత్రి ఈనెలకే ఢిల్లీలో చర్చలు జరిపారని ఆయన చెప్పారు. ప్రణాళిక సంఘంతోనే, జలశక్తి మంత్రిత్వశాఖ లోనే ఇంకా చర్చలు ముఖ్యమంత్రి మళ్ళీ రావలసున్నారు. ఈ సంవత్సరం పరిస్థితి గడ్డుగా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం ఆర్థిక మంత్రిత్వశాఖల మధ్య సంపూర్ణంగా చర్చ జరిగే వరకూ నాగార్జునసాగర్‌కు ప్రత్యేక సహాయం గురించి నాకుగా నేను ఎట్టి వాగ్దానం చేయజాలను" అని ఆయన చెప్పారు

కేంద్రమంత్రి కాకా కాలేల్కర్ ధైర్యనతో కూడా ఆ విషయంలో మాట్లాడవచ్చని ముఖ్యమంత్రి వెంగళరావు సూచించారని ఆయన చెప్పారు. ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని కూడా ఆయన చెప్పారు.

30 లక్షల ఎకరాల సాగుకు వలసిన నీరు నాగార్జునసాగర్ వల్ల లభించినప్పటికీ, ఇప్పుడు అందులో సగం భూమి మాత్రమే సాగు అవుతున్నదని అలక్ష్యమయే ఆలాలను సంపూర్ణంగానియోగించుకుంటే కేంద్ర నిల్వలకు 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సమకూర్చగలదని ముఖ్యమంత్రి చెబుతున్న విషయాన్ని ప్రతినా విలేకరులు ఆయన దృష్టికి తెచ్చారు

కాలువల నిర్మాణ పనిని త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అభిలషిస్తున్నారనీ, అందులో భాగంగానే ఇరిగేషన్ ప్రాజెక్టులపై నిధులు ఇరిగేషన్ పూర్తి కావాలని నేను కోరుతున్నాను" "పని ఎప్పుడు పనుల పరిస్థితి మాత్రం గడ్డుగా ఉన్నది" అని ఆయన చెప్పారు "రాష్ట్ర పరిస్థితి కొంత సంతృప్తికరంగా ఉన్నదని అయన వర్ణం ప్రకటించారు

రాయలసీమ లోని అనావృష్టి ప్రాంతాలలో సేద్యానికి శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీరు లభింపచేయాలని ఆ ప్రాంతానికి

(మిగతా 2వ పేజీలో

నగర విద్యాసంస్థల్లో అందరికీ ప్రవేశం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 2

అంద నగరాలలోని విద్యా సంస్థలలో ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించాలంటూ ప్రభుత్వం చూడగలదని ముఖ్యమంత్రి వెంగళరావు నేడు విధాన సభలో హామీ ఇచ్చారు.

కాలేజీలలో కానీ స్కూళ్ళలోకానీ సీట్లు ఉండవని లేదా నగరంలో విద్యా సౌకర్యం లభించదనే సందేహం ఎవరికీ ఉండనవసరం లేదని ఆయన చెప్పారు.

"సానికి అభ్యర్థి" అనే పదాన్ని నిర్వచిస్తే రాష్ట్రపతి చేసిన ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తెలుసుకోవడానికి విద్యాశాఖ పద్దులపై చర్చ సందర్భంలో శ్రీ కె. రంగదాసు ప్రశ్నించగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని పేనిరంగాహామీఇచ్చారు.

ఎట్టి తప్పక ప్రకటన కింద ఏర్పాటు చేయవలసిన తదుపరి విశ్వవిద్యాలయం ఇంకా ఏర్పాటు కానేలేదని శ్రీ రంగదాసు అన్నారు "స్థానికులుగా" పరిగణించడానికి నాలుగు సంవత్సరాలపాటు ఆ పాఠశాలలో విద్యాభ్యాసం చేయడం అనేదే అ నాలుగేళ్ళ విద్యాభ్యాసం 7వ తరగతి తరువాతనా అని కూడా ఆయన ప్రశ్నించారు.

7వ తరగతి పరీక్ష అనంతరమే విద్యాభ్యాసాన్ని గణనలోకి తీసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రపతి ఉత్తర్వు వివరాలకోసం ప్రభుత్వం చూస్తున్నదని. రాగానే సభకు సమర్పించగలమని ఆయన చెప్పారు.

కర్ణాటకలో బియ్యం లెవీ ఉత్తర్వు చెల్లదని తీర్పు

బెంగుళూరు, జూలై 2 (పి టి ఐ)

కర్ణాటక ప్రభుత్వ బియ్యం హోల్డింగ్ లెవీ ఉత్తర్వు నిత్యావసర వస్తువుల చట్టం నిబంధనలకు విరుద్ధమని కర్ణాటక హైకోర్టు నేడు కొట్టివేసింది. ఆ ఉత్తర్వును రైస్ మిల్లర్ల విషయంలో అమలు పరచడానికి ప్రభుత్వాన్ని ఆదేశించినది.

"కార్పొరేషన్ల వ్యసనం"

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 2

రాష్ట్రంలో కార్పొరేషన్ల సంఖ్య పెరిగిపోవడంపై మాజీ మంత్రి శ్రీ మూలాల నిమర్శించారు

విద్యాశాఖ పద్దులపై రాష్ట్ర విధాన సభలో ప్రసంగిస్తూ కార్పొరేషన్ల పెరుగుదల ప్రభుత్వానికి ఏ సంబంధాలు నిధిని ఆయన విమర్శించారు.

ప్రతిపక్ష కార్పొరేషన్ చైర్మెన్లు తక్కిన మంది మంత్రులేమకు ఇచ్చిన మంత్రి పదాలు. అని శ్రీ మూలాల అన్నారు.

30 వేల టన్నుల గోధుమ సరాఫరాకు యూరప్ ఉమ్మడిమార్కెట్ నిర్ణయం

బ్రసెల్స్, జూలై 2 రాయిటర్

తక్కువధరకు పౌష్టికపిండి భారత దేశానికి 30 వేల టన్నుల గోధుమ సరఫరా చేయాలని యూరప్ ఉమ్మడి మార్కెట్ కమిషన్ నిర్ణయం గెలోన్నది ఈ సరుకు యూనిటీ ఉమ్మడి మార్కెట్ దేశాల మంత్రుల మండలి ధృవీకరించ వలసిఉన్నది.

అణ్వస్త్రాల పరిమితి ఒప్పందంపై నిక్సన్, బ్రెజ్నేవ్ అంగీకారం

మాస్కో, జూలై 2

ప్రపంచానికి అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని పూర్తిగా తగ్గించే ఆయుధాల పరిమితికి సంబంధించిన పెద్ద ఒప్పందాలపై త్వరలో సంతకం చేయబోతున్నట్టు అమెరికా అధ్యక్షుడు నిక్సన్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత బ్రెజ్నేవ్ నేడు ప్రకటించారు.

ప్రపంచ హిందీ సదస్సు

నాగపూర్, జూలై 2 (పి టి ఐ)

నవంబర్ హిందీ సదస్సును వచ్చే డిసెంబర్ 27వ తేదీన ప్రారంభించ దలిచారు. ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్న సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీ పోరె తెలుపుతున్నారు.

రాష్ట్రపతి ఎన్నిక ప్రచారం:

కాంగ్రెస్ అభ్యర్థులు ఎస్. డి. శర్మతో ఫక్రుద్దీన్ అలీఅహమద్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 2 (పి టి ఐ)

పశ్చిమ నెల రాష్ట్రపతి పదవికి జరగనున్న ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ అయిన శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ నేడు కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ శంకర దయాళ్ శర్మతో సమావేశమై పరస్పర గురించి చర్చించారు.

ఈ ఎన్నికలో అన్ని పార్టీలకు చెందిన ఓటర్లను వోటు కోసం అభ్యర్థించాలనీ అన్ని రాష్ట్రాలను సందర్శించాలనీ సంకల్పించినట్టు శ్రీ అహమద్ నేడు సమావేశం అన్న తరువాత శ్రీ శర్మ నివాసగృహంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

శ్రీ అహమద్ అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిన పని కాంగ్రెస్ అభ్యర్థులు కూడా విజ్ఞప్తి చేశారు

శ్రీ శర్మ శ్రీ అహమద్ ఆశీస్సులై ఉండగా పోటీ గావ్వు పోటీ తీసారు. పదిరోజుల క్రితం తిరుపతి వెంకటేశ్వరస్వామి పటం వారి వెనుక ఉన్నది.

రాజకీయాలలో తటస్థులుగా సుదీర్ఘకాలం గడిపి ఈ రాష్ట్రపతి పదవులో నిష్కాముడా జీవనం గడపబోవడం గురించి నమస్కరించుకున్నారని పత్రికలకు శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ ఇలా అన్నారు: "నేను ఈ రాజకీయాలలోనే ఉన్నాను. నేను కీలక పాత్ర వహించడం తప్పదు కొన్ని పరిస్థితులు అన్నప్పటికీ నేను సుదీర్ఘమైన రాజకీయ జీవితం గడిపానని నేను వాస్తవం"

అహంకారంతో గర్వంతో పత్రికలను, వ్యవసాయశాఖ మంత్రిపదవి పదవినాడు పోటీపడుతున్న శ్రీ అహమద్, రెండువారాల క్రితం కంటే పరిస్థితి మెరుగైనదని అన్నారు. బియ్యం గోధుమ ధరలు తగ్గుతున్నాయని ఆయన అన్నారు

అహంకారం కొరత ఉండటంలేదు, అందులోను వర్షాలు బాగుపడి, సరిపడినంతగా ఆహారధాన్యాలు బట్టలు కాగలవని ఆయన అన్నారు. సరిపడినంతగా ధాన్యాలు నిల్వలను సమకూర్చుకున్నట్లు ఆయన పేర్కొన్నారు

గోధుమ గుజరాత్‌లో క్వింటాలుకు 145 నుండి 160 రూపాయల ధరకు లభిస్తున్నదనీ, మహారాష్ట్రలో ధర 175 దాకా ఉన్నదనీ, కేరళలో ధర 135 దాకా ఉన్నదనీ ఆయన అన్నారు.

ఈసారి వర్షాలు ఎలా కురవాలోనన్న అది పాయింటు పలువురు అపి ఉంచిన నిల్వలు, వర్షాలు బాగాకురిస్తే మార్కెట్‌లోకి రావడంతో పరిస్థితి మరింతగా మెరుగు పడగలదని ఆయన అన్నారు గత కొన్ని వారాలుగా గోధుమ సేకరణ మెరుగుపడిన దని ఆయన అన్నారు.

గత సంవత్సరం సేకరణను దృష్టిలో ఉంచుకొని అలి పాయం ఎర్పరుచుకోగలనని, ఈ సంవత్సరం సేకరణ ఆలస్యంగా ప్రారంభమైనందున ఎక్కువకాలం కొనవలసి గలదనీ ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ఇప్పటికే 28 లక్షల

(మిగతా 2వ పేజీలో)

రాష్ట్రపతి పదవికి పలువురి అభ్యర్థి

వివిధ పార్టీలతో నేటినుండి సోషలిస్టునాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 2 (పి టి ఐ)

రాష్ట్రపతి పదవికి పోటీకి ప్రతిపక్షాల అభ్యర్థిని నిలిపే విషయం పరిశీలన పార్టీలతో ప్రతిపక్షం సోషలిస్టుపార్టీ చర్చలు జరుపుతుంది

వచ్చేవారంలో పలువురు పార్టీల నాయకులతో తాము చర్చలు జరుపగలమని సోషలిస్టుపార్టీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ పత్రికలకు

ఈ చర్చలలో తాము పార్టీ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ పాల్గొంటామని ఆయన వివరించారు.

మార్క్సిస్టు, డి.ఎం.కె. నాయకులతో సంప్రదింపులకు అవసరమైతే తాము సిద్ధమని, కలిసి పనిచేయగలమని ఆయన తెలిపారు. ఎన్. ఎస్. పి ని కూడా సంప్రదిస్తామని ఆయన అన్నారు.

చోగ్యాల్ వైఖరికి నిరసనగా అసెంబ్లీ బాయ్‌కాట్‌కు కాంగ్రెస్ నిర్ణయం

గాంగ్టక్, జూలై 2 (పి.టి.ఐ.)

నూతన రాజ్యాంగ సూత్రాలను సర్దేశ్ బిడి టిక్కు చోగ్యాల్ ఆమోదం తెలపక పోవడంవల్ల నిరసనగా సిక్కిమ్ అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని సిక్కిమ్ కాంగ్రెస్ సభ్యులు నేడు బాయ్‌కాట్ చేశారు.

రాజ్యాంగ బిల్లుపై తన అభిప్రాయాలను తెలుపడానికి ప్రసంగించాలనిచోగ్యాల్ కోరినందున ఈ ప్రత్యేక సమావేశాన్ని పరిపాలనాధికారి శ్రీ బి. ఎన్ దాస్ ఏర్పాటు చేశారు

రాజ్యాంగానికి ఆమోదం పలకడంపై వరకు తాము అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాజాలమని సిక్కిమ్ కాంగ్రెస్ సభ్యులు ఒక లేఖలో తెలిపారు.

నేడు రాత్రిలోగా చోగ్యాల్ రాజ్యాంగాన్ని ఆమోదించకపోతే రేపటి నుండి దానిని అమలు జరపడానికి భారత ప్రభుత్వంపై ఆశ పెట్టుకొని ఉన్నామని వారు తెలిపారు

సిక్కిమ్ అసెంబ్లీ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలనే సిక్కిమ్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాతిలెండప్ దోర్జీ కోరికను అంగీకరించ జాలనని నిన్న రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చిన సందర్భంలో చోగ్యాల్ పకటించారు.

సిక్కిమ్‌లో వెంటనేనూతన ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు గైకొనవలసిందిగా ప్రధాన పరిపాలనాధికారి శ్రీ బి. ఎన్. దాస్‌ను కోరాలని అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నేడు తీర్మానించినట్టు దోర్జీ వివరించారు.

రాజ్యాంగ వ్యవహారాలలో చోగ్యాల్ జోక్యాన్ని ఇకనైతమూ అనుమతించరాదని కోరుతూ సిక్కిమ్ కాంగ్రెస్ శాసన సభా పార్టీ తీర్మానించినట్టు తెలుపుతూ ప్రధాని ఇందిరాగాంధీకి, విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌కు తాను టెలిగ్రామ్ పంపినట్లు దోర్జీ పేర్కొన్నారు

1973 మే తర్వాతనుండి ఒప్పందానికి అనుగుణంగా నూతన రాజ్యాంగం నిబంధనలను వెంటనే అమలుజరపడానికి చర్యలు గైకొనవలసిందిగా ఈ తీర్మానం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

భారత ప్రభుత్వ రాజకీయాధికారి శ్రీ కె. ఎన్ దాస్‌పాలు, పరాన పరిపాలనాధికారి శ్రీ బి. ఎన్. దాస్ నేడు చోగ్యాల్‌ను కలుసుకొని చర్చలు జరిపారు. రాజ్యాంగ బిల్లును చోగ్యాల్ ఆమోదించాలని ప్రజల ఆందోళన పెరుగుతున్నది.

నేడు ఉదయం జరిగిన చర్చలవివరాలు తెలియలేదు కాని సాంటనే నూతన రాజ్యాంగానికి అనుగుణమైన చర్యలు గైకొనాలని సిక్కిమ్ అసెంబ్లీ 82 స్థానాలో 81 స్థానాల బలంతో సిక్కిమ్ కాంగ్రెస్ తమ వైఖరిని పునరుద్ఘాటించింది.

రాజ్యాంగ బిల్లుకు ఆమోదం తెలిపిన వెంటనే అసెంబ్లీ సమావేశంలో చోగ్యాల్ ప్రసంగించవచ్చునని సిక్కిమ్ కాంగ్రెస్ నాయకుడు దోర్జీ పకటించారు

బిహార్ అసెంబ్లీ వద్ద సత్యాగ్రహుల అరెస్టు

పాట్నా, జూలై 2 పి టి ఐ

బిహార్ అసెంబ్లీలో వెళ్ళనీయకుండా శాసన సభ్యులను అలకాయించిన 41 మంది సత్యాగ్రహులను నేడిక్కడ అరెస్టుచేశారు

అసెంబ్లీ గేటుకోసమై గత నెల 7నుండి జాతీయవర్గ సమితి సాగిస్తున్న ఆందోళనలో భాగంగా ఈసత్యాగ్రహం జరిగింది

బస్సుల బాయ్‌కాట్ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 2

రాష్ట్రరోడ్డు రవాణాకార్పొరేషన్ బస్సు చార్జీలను విపరీతంగా పెంచినందుకు నిరసనని తెలుపడం కొరకు రేపు బస్సులను బాయ్‌కాట్ చెయ్యాలని తెలంగాణా యువజన సమితి కన్వీనర్ శ్రీ ఎన్. యాదవరెడ్డి ఒక పకటనలో విజ్ఞప్తి చేశారు

తెలంగాణా ప్రయోజనాలను పూర్తి విరుద్ధంగా ఉన్న "స్థానిక అభ్యర్థి" నిర్వచనాన్ని ప్రతిపాదించడానికి తెలంగాణా స్వతంత్ర ప్రభుత్వంపై విద్యార్థులు తిరుగుబాటు జరపాలని తొలి చర్యగా రేపటి బస్సుల బాయ్‌కాట్ ఉద్యమాన్ని జయప్రదం చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు

న్యూ సెన్స్ కాలేజి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. అశోక్, పరాన కార్యదర్శి శ్రీ రాజ్‌మోహన్ జారీచేసిన పకటనలో బస్సు చార్జీల పెంచింపును తీవ్రంగా విమర్శించారు.

హిందూమహాసముద్రంలో తిరిగి, ఉద్రిక్త నౌకలు

వాషింగ్టన్, జూలై 2 (యు పి ఐ)

రెండు మార్గాల ప్రయాణం తర్వాత అమెరికా నేడు పశ్చిమ ఆసియాలో నౌకలను హిందూమహాసముద్రానికి తరలించినట్టు నౌకాదళం చెప్పినది

జీసజులు అమర్చిన క్షిపణులతో "యుద్ధనౌక ఈ నౌకల సమూహానికి అగ్రభాగంలో, అందు రెండు "డిస్ట్రాయర్" నౌకలు, మరొక చమురు రవాణా నౌక ఈ నౌకల సమూహంలో ఉన్నాయి.

కౌన్సిల్ చైర్మన్‌గా నివర్తి వెంకటసుబ్బయ్య ఎన్నిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 2

రాష్ట్రవిధానపరిషత్ అధ్యక్షులుగా శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ వెంకట సుబ్బయ్య తరపున ప్రతిపక్షాలు కూడా నామినేషన్ దాఖలుచేసి రాష్ట్రంలో మంచి సాంప్రదాయాన్ని ఏర్పాటుచేసారు. సి.పి.ఐ. నాయకులు శ్రీ కె. వి. కృష్ణారావు, సి.పి.ఎం. నాయకులు శ్రీ పి. రామారావు, మూలనారాయణజీ వేదికపైకి తీసుకు వెళ్ళారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వెంగళరావు శ్రీ వెంకట సుబ్బయ్యను, ప్రతిపక్షాలను అభినందించారు. ప్రతిపక్షాలు కూడా శ్రీ వెంకట సుబ్బయ్య తరపున నామినేషన్ దాఖలు చేయడం శుభ సూచకమని ఆయన అన్నారు స్వాతంత్ర్యోద్యమం తరువాత నామినేషన్లు వచ్చినట్టు పత్రికలు ప్రతిపక్షాలు, కాంగ్రెస్ కూడా ఆయన తరపున నామినేషను దాఖలుచేసి సంధువల్ల శ్రీ వెంకట సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు శ్రీ రెడ్డి సభ్యుల హర్షధ్వానాలు, కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు.

ఆనంతరం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, సభానాయకుడు, జలశక్తి మంత్రి శ్రీ కృష్ణమూర్తియాదు ప్రతిపక్ష నాయకులు శ్రీ వై. విశ్వేశ్వరావు, వి రామారావు, మూలనారాయణజీ వేదికపైకి తీసుకు వెళ్ళారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వెంగళరావు శ్రీ వెంకట సుబ్బయ్యను, ప్రతిపక్షాలను అభినందించారు. ప్రతిపక్షాలు కూడా శ్రీ వెంకట సుబ్బయ్య తరపున నామినేషన్ దాఖలు చేయడం శుభ సూచకమని ఆయన అన్నారు స్వాతంత్ర్యోద్యమం

మిగతా 2వ పేజీలో

ADMISSION NOTIFICATION
TODAY LAST DAY OF ADMISSIONS
CLASSES COMMENCING FROM
5-7-1974

TO EMPLOYED/UNEMPLOYED, BOYS/GIRLS, IN PERSON/BY POST FOR THE FOLLOWING COURSES:

1. AMIE: Studentship, Section 'A' & 'B'
2. AMIETE: (Electronics & Telecom) Studentship, Section 'A' & 'B'
3. AMAeSI (Aeronautical): Stship, Section 'A' & 'B'
4. AMIIChemE (Chemical): Stship, Part I & II
5. IERE (UK) Electronics & Radio Engg.
All the above courses are recognised by Government as Equivalent to B.E.
6. AMIAE (Automobile) Stship, Section 'A' & 'B'
7. LME, LCE, LEE & LECE: Entrance & Final S.S.C. failed candidates are eligible for admission to the following courses:
8. AMIMI (Motor Industry): Part I, II & III
9. Refrigeration & Airconditioning Diplomas
10. Draughtsmanship (Mech & Civil).

SPECIAL FEATURES:
Morning / Evening / Rotational Shift Classes.
Workshop training, full technical Library, good hostel accommodation
Prospectus with Admission Form: Rs. 3-00 by cash/3-50 by M.O.
OFFICE TIMINGS: 9 A.M. to 1 P.M. and 5 P.M. to 8 P.M.
Sundays: 9 A.M. to 1 P.M.

College of Technology & Engineering
110, Sarojini Devi Road, SECUNDERABAD-500003.
Dana Gardens, VISAKHAPATNAM-530004
PRINCIPAL B. N. REDDY B.E. M.I.E. (I)
Retd Chief Engineer

పంచాయత్‌రాజ్ అధీనంలోని స్కూళ్ళ స్వాధీనం ప్రసక్తిలేదు

విద్యామంత్రి ఎమ్. వి. కృష్ణారావు ప్రకటన: విద్యాశాఖ పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 2

తీర్పు సాయి అధికారులకు మిగిలిపోన భారమవుతుంది కాబట్టి, పంచాయత్‌రాజ్ సంస్థల ఆజమాయిషీలోఉన్న విద్యాసంస్థలను ప్రభుత్వం స్వీకరించే అవకాశం లేదని విద్యాశాఖ మంత్రి ఎమ్. వి. కృష్ణారావు తీపి స్పష్టం చేశారు

[illegible] విద్యాశాఖ పద్దులపై చర్చ సందర్భంలో [illegible] సమాధానమిస్తూ ఆయన [illegible]

ప్రైవేటుగా స్థాపన చేశారు

పంచాయతీరాజ్ సంస్థల అధీనంలోని విద్యాసంస్థలు సక్రమంగా పనిచేసే విధం చూడడానికి సమగ్రమైన బాధ్యతకిమాన్ని రూపొందించగలమని ఆయన చెప్పారు

మంత్రి సమాధానం తర్వాత [illegible] విద్యాశాఖ పద్దులను సభ ఆమోదించింది

[illegible] స్కూళ్ళను స్వీకరించాలన్న [illegible] సూచనలు [illegible]

(మిగతా 2వ పేజీలో)

ఇజ్రాయిల్ లో 96 కోట్ల డాలర్ల మేర పన్నులు

టెల్‌అవివ్, జూలై 2 (యు పి ఐ)

పెనిలిక్ పెంచుకోవడానికి, ఎగుమతులను నిరోధించడానికిగాను 96 కోట్ల అమెరికన్ డాలర్లమేర పన్నులు విధిస్తున్నట్టు ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి పకటించారు

పన్నులు భారం సంపన్నులపైన, పేదలపై ఒకేరకంగా ఉంటుంది

స్థానిక అభ్యర్థి నిర్వచనం తెలంగాణాకు హానికరం

వివిధ సంఘాల నాయకుల విమర్శ

హైదరాబాద్, జూలై 2 (పి టి ఐ)

విద్యాసంస్థలలో పరిశ్రమిక స్థానికులు పదానికి నిర్వచనంతో నిన్న వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వులపట్ల తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ జి సత్యనారాయణ రెడ్డి నేడు తీవ్ర అసంతృప్తి ప్రకటించారు

"స్థానిక అభ్యర్థి" నిర్వచనం ఆశాభంగం కలిగించినదనీ, అసలు ఏ సూత్రమూ లేనప్పుడు ఉండే పరిస్థితి ఇప్పుడు ఏర్పడిందని శ్రీ సత్యనారాయణ రెడ్డి అన్నారు

"విసిగి వేసారిన ఆంధ్ర తెలంగాణా సమస్యకు" ఆంధ్రప్రదేశ్‌నువిభజించడమే ఏకైక పరిష్కార మార్గమని ప్రజాసమితి అధ్యక్షుడు మరోసారి ప్రకటించారు

"స్థానిక అభ్యర్థి" నిర్వచనం పూర్తిగా ఆంధ్రులకు అనుకూలంగా ఉందని తెలంగాణా యువజన సమితి కన్వీనర్ శ్రీ ఎన్. యాదవరెడ్డి అన్నారు

తెలంగాణా విద్యార్థులకు తమ ప్రాంతంలో విద్యాభ్యాసం చేసుకొనే అవకాశాన్ని కూడా దక్కకుండా చేశారని ఆయన అన్నారు.

తల్లి తండ్రుల ఉన్నస్థలం పాతపద్ధతిగా స్థానిక అభ్యర్థికి నిర్వచనం చెప్పాలని శ్రీ యాదవరెడ్డి సూచించారు

స్థానిక అభ్యర్థి నిర్వచనం "విశిష్టంగా, ఇష్టానుసారంగా" జరిగినదనీ ఈ నిర్వచనం తెలంగాణా ప్రయోజనాలకు హానికరమని తెలంగాణా ఎన్. జి. వోల సంఘాధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి చెప్పారు

స్థానిక అభ్యర్థి నిర్వచనం పని నిర్వహణ పకటనకోసం తెలంగాణా ఎన్. జి. వోల సంఘం సమావేశాలు జరుపుతారని ఆయన చెప్పారు,

స్థానిక అభ్యర్థి నిర్వచనం తెలంగాణా విద్యార్థులను పూర్తిగా దూరంచేసినదిగా తెలంగాణా విద్యార్థి సమితి విమర్శించినది. ఈ ఉత్తర్వును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని

(మిగతా 2వ పేజీలో)

Wait please....

Do you know why maximum number of students are joining this college?
Because .....

1. This is the only college in the whole of A. P. which is having its own Electronics, Radio, Tele-communication & Automobile Laboratory with all modern equipments and ample opportunities are provided to the students to practise in the workshops for their bright future.
2. For the students of other courses the college is having arrangements with different workshops and all students are sent for apprenticeship.
3. The classes are conducted by qualified and well experienced staff members.
4. Excellent Technical Library for the benefit of the students.
5. Rotational shifts. Students can join according to their convenience in any of the shifts
6. This College is the only approved Examination Centre and also recognised and affiliated in the whole of A.P. for the Institution of Automotive Engineers and the Institution of Motor Industries (India)
7. The management always keeps the parents in touch with the progress of their wards by sending monthly progress reports.
8. Well disciplined College in Andhra Pradesh with maximum results to their credit.
9. Free cyclostyled notes available to all postal students and to the local students on important chapters
10. This College, is the oldest and biggest in the whole of A.P. having its own Hostel for outsiders and has produced thousands of Engineers working throughout India. Students from all over India and abroad are on rolls.

ADMISSIONS UPTO JULY 5, 1974
(If seats are available)

(a) GRADUATESHIP (B.E.) AMIE (I) Studentship, Section 'A' & 'B' in Civil, Mech. Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering.
(b) GRADUATESHIP (B.E.):— Electronics & Telecommunications (AMIETE) Section 'A' & 'B' (The college is having its own up-to-date laboratory for practicals with all modern equipments).
(c) GRADUATESHIP (B.E.):— Aeronautical Engg. Part Studentship Sec. 'A' & 'B'
(d) GRADUATESHIP (B.E.):— Electronics & Radio Engg. (IERE-UK)
(e) GRADUATESHIP (B.E.):— Marine Engineering (UK)
(f) GRADUATESHIP (B.E.):— Production Engineering (UK).
(g) GRADUATESHIP (B.E.):— Naval Architect (U.K)
(h) GRADUATESHIP (B.E.):— Chemical Engineering (AMII CHEME) Studentship, Section 'A' & 'B'
(i) GRADUATESHIP (B.E.):— Metal Engineering (LIM, India)
(All the above courses are recognised by the Govt. of India and all Union States as Equivalent to B.E. or B.Tech. Degree)
(j) GRADUATESHIP:— Automobile Engineering (AMIAE) Studentship Section 'A' & 'B'
(k) A.M.I.M.I. (India) Diploma Standard in Automobile Engineering (For courses (j) & (k) the college is having its own laboratory for practicals and is an approved examination centre).
(l) STATE BOARD OF TECHNICAL EDUCATION A.P.:— DIPLOMA L

పంచాంగం

శుభకృత్ సంవత్సరం, జూలై 3

శ్రీ శ్రీ శార్వరి నామ సంవత్సరం ఆషాఢ శుక్ల దశమి తదుపరి ఏకాదశి, సాయంత్రం 4.04 నిముల వరకు తదుపరి పూర్ణిమ. దినవారం-బుధవారం. నక్షత్రం పూర్వాషాఢ, వర్జ్యం తెల్లవారు జామున 3 గం 1-48 నిముల నుండి 5-22 నిముల వరకు.

దుర్ముహూర్తము మధ్యాహ్న సమయములు, ఏకోత్తర ప్రయత్నములకూ ఉద్యోగ ప్రయత్నములు, గృహప్రవేశములందు మార్పులు కలవు. వివాహములనీయరాదు.

సాయంకాలం శ్రీరంగసంబంధ విషయములకూ, బహిరంగసభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్థిరంగా ధరలు యథాతథముగా నుండును. కూరలు, నూనెగింజలు, ధర తగును. కత్తి, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

బుధవారం, జూలై 3

భుట్టో నిరర్థకయాత్ర

శ్రీ భుట్టోగారి బంగ్లాదేశ్‌యాత్ర పాక్-బంగ్లా సంబంధాలలో నూతనాధ్యాయాన్ని సృష్టిస్తుందని ఎవరూ ఆశించకపోయినా మరీ ఇంత నిష్ప్రయోజనకరంగా పరిణమిస్తుందని కూడా ఎవ్వరూ అనుకోలేదు శ్రీ భుట్టోగారు బంగ్లాదేశ్ వెళ్ళడానికి నిర్ణయించారంటే అవసరమైతే కొన్ని సర్దుబాట్లకు అంగీకరించి, ఉభయ దేశాల మధ్య కొంత సామరస్య సాధనకు తోడ్పడతారని ఎవ్వరైనా ఆశిస్తారు. కాని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్ హుసేన్ అన్నట్టు శ్రీ భుట్టోగారు ఒక మహదవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు.

అదినుండి కూడా శ్రీ భుట్టో దౌత్యపరమైన సమస్యలపట్ల మొండి [illegible] తులాల హామీలు గా వచ్చారు. నిర్మించుట [illegible] షేక్ ముజిబుర్ 12 లక్షల టిపీ [illegible] పెద్దలు [illegible] ఔదా [illegible] భుట్టో [illegible] నుండి ఆయ [illegible] దినది సహాయ నిరా [illegible] త్రమే. సంయుక్త ప్రక [illegible] పాలం విషయంలో కూడా భుట్టాభిప్రాయం కుదరడం కష్టమైపోయినదంటే దాన్ని బట్టి ఊహించవచ్చు.

ఉభయదేశాలమధ్య వెంటనే పరిష్కారం కావలసిన సమస్యలు రెండు ఉన్నాయి ఒకటి ఆస్తుల పంపిణీ బంగ్లాదేశ్ రెండున్నర సంవత్సరాల క్రితంవరకు పాకిస్తాన్‌లో ఒక భాగంగా ఉండేది ఉత్పత్తిలో ఈప్రాంతం వాటా చాలానే ఉన్నప్పటికీ ఆస్తులను సమకూర్చుకోవడంలో దీనికి ఎప్పుడూ అన్యాయం జరుగుతూనే వచ్చింది. ఇప్పుడు బంగ్లాదేశ్ స్వతంత్రదేశమైపోయింది. కనుక ఆస్తులలో తమకు రావలసిన వాటాపంచి ఇవ్వాలని కోరడంలో అసహజమేమీలేదు. ఆ విషయం ముందు తేల్చాలని షేక్ ముజీబ్ కోరడంలో తప్పేమీలేదు. రెండవది బంగ్లాదేశ్‌లో ఉండిపోయిన పాకిస్తానీల పరటాయింపు సమస్య. వేలాది సంఖ్యలో ఉన్న ఈరకం జనాన్ని నిరవధికంగా పోషిస్తూఉండటం బంగ్లాదేశ్‌కు సాధ్యమయ్యే విషయం కాదు. పైగా వీరంతా పాకిస్తాన్‌పట్ల బహిరంగంగా తమ అభిమానాన్ని ప్రకటించుకోవడమేగాకుండా భారత వ్యతిరేక, బంగ్లాదేశ్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ రాజకీయ, [illegible] సమస్యలను ఉత్పన్నం చేస్తున్నారు. ఇటువంటికార్యకలాపాలను ఏ ప్రభుత్వం కూడా సహించదు అందుకే షేక్ ముజీబ్‌గారు వీళ్ళ సంగతి తేల్చమన్నారు. ఈ రెండు సమస్యలు పరిష్కారమైతే ఉభయదేశాలమధ్య సుహృద్భావపూరితమైన వాతావరణంఏర్పడుతుంది. [illegible] ఉపఖండంలో శాంతికి సుస్థిరతకు దోహదం చేస్తుంది.

కాని శ్రీభుట్టోగారు ఈపర్యటనను 1971 సంఘటనలో తన పాత్రను సమర్థించుకునే ఉద్దేశ్యంతో చేపట్టినట్టు తోస్తున్నది. విలేకరుల గోష్ఠిలో ఆయన చెప్పిన సమాధానాలు ఈ అభిప్రాయాన్నే ధ్రువపరుస్తున్నాయి. అదును చూచుకుని బంగ్లాదేశ్‌ను లొంగదీసి తనకు అనుకూలమైనపనులు చేయించుకుందామనే తాపత్రయం కూడా ఉండకపోయేదు. వంచనను రాజనీతిగా చలామణీ చేయడంలో ఆయనకుఆయనే సాటి. తనకు అనుకూలమని అనుకున్నప్పుడు ఆయన సిమ్లా వచ్చాడు. ఇస్లామిక్ శిఖరాగ్ర సమావేశానికి తొలిరోజున బంగ్లాదేశ్‌కుపరిగణనిచ్చాడు. ఇప్పుడు నూటఅరవై మంది బృందాన్ని తీసుకుని ఆర్భాటంగా ఢాకా వచ్చాడు. ఏ అవకాశాన్నయినా తనకు అనుకూలంగా త్రిప్పుకోడానికి ఆయన ప్రయత్నించడం చాలా సందర్భాలలోనెగ్గుకు రావడం జరుగుతూ వచ్చింది.

ఈసారి ఢాకా పర్యటనలోనే శ్రీ భుట్టోగారి ఎత్తులన్నీ బొత్తిగా నీళ్లుగారిపోయినవి. మృతవీరుల స్మారక చిహ్నాన్ని సందర్శించే కార్యక్రమాన్ని ఎగగొడదామని ఆయన ప్రయత్నించాడు. కాని అదేం కుదరదని బంగ్లాదేశ్ నాయకులు ఆయనకు ఖండితంగా చెప్పేశారు. ఢాకాలోకెల్లా పెద్దదైన మసీదుకు వెళ్ళి నమాజుచేసి తన వాక్చాతుర్యంతో, మతావేశాలను రెచ్చగొట్టి జనాన్ని ఆకర్షించుదామని మరో ఎత్తు వేశాడు. కాని అదీ కుదరనివ్వలేదు. అధ్యక్షునితో కలిసి ఆయన నివాస గృహంలోని చిన్న మసీదులో నమాజు చదువుకొమ్మని ఆహ్వానించాడు. ఆవిధంగా దెబ్బతిన్న శ్రీభుట్టో మరింత బిగుసుకుపోయి తన శ్రమంతానిరర్థకమయ్యేటట్టుచేసుకున్నాడు.

ముందు తేలవలసిన సమస్యలను ప్రక్కకునెట్టి దౌత్య సంబంధాల పునరుద్ధరణ గురించి పట్టుదల వహించడంలో అర్థమేమిటి. ఆస్తులపంపిణీకి కనీసం సూత్రప్రాయంగా అంగీకరించినా వివరాలు తర్వాత రూపొందించుకోవచ్చు. ఉభయదేశాల మధ్య నలుగుతున్న ప్రధాన మైన సమస్యలపై ఇచ్చిపుచ్చుకోడానికి ఏమీలేనప్పుడు ఈ పర్యటన ఎందుకు తలపెట్టినట్లు? దీనివల్ల సామరస్యం పెరగక పోగా స్పర్థలు పెరగడానికి ఆస్కారం ఉన్నది తమదేశంలో రాజకీయ ఒత్తిడులవల్ల బద్ధుడనై నిస్సహాయుడనై పోయానని తిరిగి వెడుతూ శ్రీభుట్టో షేక్‌ముజీబ్‌కు పంపిన సందేశంలో పేర్కొన్నట్ట వినికిడి. అదేనిజమై పరిస్థితులను సానుకూలపరచుకుని తన చిత్తశుద్ధిని ప్రదర్శించుకోవడానికి ఆయన మరో అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. కాని మళ్ళీ వంచనకే పాల్పడితే మాత్రం ఫలితాలు మరోరకంగా ఉండవు.

పంత్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

వెందిన శాసన సభ్యులు గతరాత్రి తమతో సమావేశమై విజ్ఞప్తి చేసారని శ్రీ పంత్ తెలిపారు. కృష్ణాసిడీ జలాల పంపిణీకి సంబంధించి ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డును వారి దృష్టికితెచ్చామనీ, అయినా కేంద్రంతో రాష్ట్రం అవసరమనినదిగా రాయలసీమ అభివృద్ధి సమితి అధ్యక్షునికి సూచించానని ఆయన చెప్పారు

'సానిక అభ్యర్థి' పదాన్ని నిర్వచిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వును పురస్కరించుకుని తమతో తెలంగాణ నాయకులు సమావేశమైన విషయాన్ని ప్రస్తావిస్తూ ముందు తమతో సంప్రదించలేదనేది వాస్తవమే తప్ప ఆ నిర్వచనాన్ని పెద్దగా వ్యతిరేకించలేదని శ్రీ పంత్ తెలిపారు

జనాభా తగ్గడానికి బ్రహ్మచర్యం

ఆదర్శ వినోబాభావే సూచన

వార్ధాగంజ్, జూలై 2 [పి టి ఐ]

కుటుంబంలోని పతి ముగ్గురు పౌరులలో ఒకరు బ్రహ్మచర్యాన్ని స్వీకరించడము వల్ల మనదేశంలో జనాభా పెరుగుదలను అరికట్టవచ్చని ఆదర్శ వినోబాభావే గుజరాత్ మాజీ గవర్నర్ శ్రీమన్‌నారాయణకు సూచించారు.

పౌనార్ ఆశ్రమంలో గత ఆదివారం శ్రీమన్‌నారాయణ్ సర్వోదయ నాయకుడు వినోబాభావేతో జరిపిన చర్చల సందర్భంగా ఈ సూచన వచ్చింది. ప్రభుత్వం కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలు జరుపుతున్నా జనాభా తగ్గడ లేదని అందువల్ల జాతీయస్థాయిలో బ్రహ్మచర్యాన్ని అనుసరించడమే ఉత్తమమని వినోబాభావే అభిప్రాయపడినారు.

ఇరవైఐదు సంవత్సరాల వయస్సువచ్చే వరకు ఎవరూ వివాహం చేసుకోరాదని 40వ సంవత్సరంలో గృహస్థాశ్రమాన్ని వదలి వాన ప్రస్థాన్ని స్వీకరించాలని ఆయన దేశప్రజలని శ్రీమన్‌నారాయణ్ అన్నారు.

షేక్ అబ్దుల్లా రాజకీయ పునరావాస యత్నాలకు ప్రతిఘటన

శ్రీనగర్, జూలై 2 (పి.టి ఐ)

జాతీయ సమగ్రతపేరు షేక్‌అబ్దుల్లాకు రాజకీయ పునరావాసాన్ని కల్పించడానికి జరిగే ప్రయత్నాలకు జనసంఘం ప్రతిఘటించుతుందని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎస్ భండారీ నేడు తెలిపారు

జమ్మూ కాశ్మీర్‌లో చరిత్రను వెనక్కు తిప్పే జాతీయ వ్యతిరేక ప్రయత్నాలను ఎదిరించడానికి దేశభక్తులను తమ పార్టీ సంఘటిత పరచుతుందని ఆయన పత్రికా విలేకరులతో మాటాడుతూ అన్నారు

నిమ్మపల్లిలో హరిజనులపై దౌర్జన్యం చేసినట్టు ఆరోపణ

సిరిసిల్ల, జూలై 2

నిమ్మపల్లి గ్రామంలో పేదహరిజనులపై కొందరు వ్యక్తులు చేసిన దౌర్జన్యం పట్ల నలుగురు గాయపడ్డారని సిరిసిల్ల తాలూకా రైతు కూలీ సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అనేక సందర్భాలలో హరిజనులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయనీ, వారినుండి జుర్మానాలు వసూలు చేస్తున్నారనీ ఈ ప్రకటనలో పేర్కొన్నారు

సత్వరమే సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపనకు అభ్యర్థన

విధానసభలో విద్యాశాఖ పద్దులపై చర్చలో సభ్యుల సూచనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 2

సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపనకు వెంటనే పూనుకొనాలని మాజీ మంత్రి మూర్తిరాజు నేడు విధానసభలో కోరారు

విద్యాశాఖ పద్దులపై చర్చలోపాల్గొంటూ ఆయన ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అమలుపరచడంలో జాప్యం చేసుందటాన్ని విమర్శించారు. తిరుపతి దేవస్థానం నిధులతో సంస్కృత విశ్వ విద్యాలయాన్ని స్థాపించవచ్చని శ్రీ మూర్తిరాజు అన్నారు

సంస్కృత విశ్వ విద్యాలయానికి విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ సవాయాన్ని గణనీయంగా సంపాదించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని కేవలం దాని ఆదేశాలకోసం ఎదురుచూడరాదని మూర్తిరాజు సూచించారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్‌ఛాన్సలర్‌ను అపకీర్తిపాలు చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన ఉన్నత విద్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నారని మూర్తిరాజు అన్నారు

పూర్తి విద్యా వ్యవస్థపై ప్రభుత్వం పూర్తి పర్యవేక్షణలను కలిగిఉండాలని విద్యారంగంలో భిన్నవ్యవస్థ లుండటం వాంఛనీయం కాదని విద్యాసంస్థలు చిన్నపరిశ్రమలుగా నిర్వాహకులకు లాభాలు తప్పేవిగా తయారయినవని శ్రీ ఎ శ్రీరాములు (పి డి) అన్నారు.

హైస్కూలు విద్యార్థులకు నిర్ణయించిన సాంఘిక శాస్త్ర పాఠ్య గ్రంథాలకుండి కొన్ని వాక్యాలను శ్రీరాములు సభలో చదివి వానిలోని లోపాలను ఎత్తిచూపి సభ్యులు కొన్ని నిముషాలు వినోదాన్ని కలిగించారు. చరిత్ర గ్రంథాలుకూడా లోపభూయిష్ఠంగా ఉన్నాయని ఆయన అన్నారు. విద్యా విధానాన్ని మార్చడానికి తీవ్రమైన మార్పులు అవసరమని శ్రీరాములు సూచించారు

శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి (వైస్ డి ఎన్) మాటాడుతూ విద్యార్థులనుండి విరాళాలు వసూలుచేసే విద్యా సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే అన్ని గ్రాంటును ఆపివేయాలని ఎయిడెడ్ ప్రయివేటు పాఠశాలలో కళాశాలల నిర్వాహకులు అవినీతి పద్ధతులను అనుసరిస్తున్నారని అట్టి విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనీ నిధులతో లేదా ఉపాధ్యాయులకు సక్రమంగా వేతనాలు లభించే ఏర్పాటు చేయాలని కోరారు

ఆందోళనకాలంలో తెలంగాణా నుండి ఆంధ్ర ప్రాంతానికి బదిలీచేసిన పలువురు ఉపాధ్యాయులు ఇంకా సూపర్ న్యూమరీ పోస్టులలోనే ఉన్నారని వారికి రెగ్యులర్ పోస్టులను ఇవ్వలేదని పాఠశాలలు పాలనా సంస్థలలో విద్యార్థులకు పాతిపదిహేనవ్రాయి సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు శ్రీ వడ్లకొండ సత్యనారాయణ (కమా) చర్చలో పాల్గొంటూ శ్రీ మూర్తిరాజు చేసిన విమర్శలను ఖండించారు ఆయన 6వ పిడ్యాసంస్థలను స్వాధీనపరచుకోవడం ఆ సంస్థల వ్యవహారాలను చక్కదిద్దడానికి విధానసభ కమిటీని ఒకటి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు శ్రీ మూర్తిరాజు విద్యా పెట్టుగా ఎంతో నిధులు ఖర్చుపెట్టి ఫలితాలు వసూలుచేసుకున్నారని శ్రీ సత్యనారాయణ ఆరోపించారు

పంచాయతీరాజ్ సంస్థల ఆధ్వర్యంలో కల విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అధ్యాపక సిబ్బందిని నియమించడంలో ఇవి అవినీతి విధానాలను రాజకీయాలను జొప్పిస్తున్నాయని ఆయన విమర్శించారు

శ్రీమతి డి. భానుతిలకం (కాం) డిటెన్షన్ పద్ధతిని రద్దు చేయడంవల్ల విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం నిర్లక్ష్యవైఖరి పెరుగుతున్నదని అన్నారు

సయ్యద్ హుసేన్ (మజ్లిస్) విద్యా పాఠ్యాన్ని మనదేశంలోను మన రాష్ట్రంలోను సరిగా గమనించడం లేదని విద్యా విధానంలోను పరీక్షా పద్ధతిలోను తీవ్రమైన మార్పులు అవసరమని విశ్వవిద్యాలయాలను రాజకీయవాదుల చేతులలోకాక విద్యావేత్తల చేతులలో ఉంచాలని కోరారు

ఉర్దూపట్ల ప్రభుత్వం వివక్షతతో వ్యవహరిస్తున్నదని జంట నగరాలలోని కొన్ని పాఠశాలలో ఉర్దూ సెక్షనను మూసివేశారని ఉన్మానియా మెట్రిక్ పరీక్షను కొనసాగించాలని ఆయన అన్నారు

శ్రీ జె. నరసింగరావు (కాం.) విద్యా విధానం ఏకరీతిగా ఉండాలని, అన్నివిద్యా సంస్థలను ఒకే పాలన క్రిందికి తేవాలని అన్నారు.

శ్రీమతి టి. రత్నాబాయి (కాం.) గిరిజన హాంతాలలో విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

ఆసీఫ్‌పాషా (కాం.) విరాళాల పద్ధతిని రద్దుచేయరావని అన్నారు. విరాళాల వసూళ్ళపై గరిష్ఠ పరిమితిని పెట్టాలని, విరాళాల పద్ధతిని రద్దుచేసే ప్రయత్నం కళాశాలలు ఆర్థిక చిక్కులను ఎదుర్కొనవలసి వి పాలవెల్లి (కాం విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తిని తగ్గించాలని సూచించారు.

ఎ కృష్ణారావు (కాం) పాథమికస్థాయికి ముందు బోధించవలసిన విద్యపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలన్నారు

శ్రీమతి రాణీ సుందరమణి (కాం) చిదూరు జిల్లా పుంగనూరులోబాలికల కళాశాలను ఏర్పరచాలన్నారు.

విజయ శిఖామణి (కాం) పాఠశాలలో డిటెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలని కోరారు ఈ పద్ధతి లేకపోవడంవల్ల విద్యాస్థాయి తగ్గిపోయినదని మన రాష్ట్రానికి మహిళా విశ్వ విద్యాలయం కావాలని అన్నారు

సి. హెచ్. పరశురామ్ నాయుడు (ఎ పి పి టి) పదవ తరగతి వరకు విద్యా నిర్బంధంచేయాలని కోరారు.

ఎం ఓంకార్ (మార్క్సిస్ట్) వరంగల్‌లోని పాంతీయ ఇంజనీరింగ్ కళాశాల కేంద్రం అజమాయిషీలోనే ఉండాలని కోరారు సుల్తాన్‌సలాహుద్దీన్ ఒవైసీ (మజ్లిస్) ఉర్దూ మీడియం పాఠశాలలకు ప్రభుత్వంసహాయం చేయాలని కోరారు

యెలప్ప (కాం) విశ్వవిద్యాలయాల పాలనా మండలాలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కూడదని అన్నారు

సాంకేతిక విశ్వవిద్యాలయం డిగ్రీల గుర్తింపుపై ఆందోళన అవసరంలేదని వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 2

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ విద్యార్థులకు తమ డిగ్రీలను ఇతర విశ్వవిద్యాలయాలు గుర్తించడంలో సందేహం ఉండనవసరం లేదని విద్యామంత్రి శ్రీ ఎం. వి కృష్ణారావు నేడురాష్ట్ర విధాన సభలో అన్నారు

ఇంతవరకు పరస్పర ప్రాతిపదికపై 24 యూనివర్సిటీలు సాంకేతిక విద్యాసంస్థలు జవహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం డిగ్రీలను గుర్తించాయని శ్రీ. వంకట సత్యనారాయణకు మంత్రి తెల్పారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కూడా దీనిని గుర్తించడంవల్ల యూనివర్సిటికి నిధులు గాంటు సమకూర్చుకోవడానికి మార్గమే ప్రధానంగా తోడ్పడుతుందని మంత్రి వివరించారు. గుర్తింపు ఇవ్వవలసినదిగా గ్రాంట్స్ కమిషన్‌కు విజ్ఞాపన పంపించామని, కేంద్రవిద్యా వ్యవహారాల మండలి త్వరలో ఢిల్లీలో సమావేశమౌతున్నదని అప్పుడు యీ అంశాన్ని వారి దృష్టికి తీసుకువస్తామని కూడా మంత్రి చెప్పారు.

రాష్ట్రశాసనసభ చటంద్వారా ఏర్పడిన ఏ యూనివర్సిటీ డిగ్రీ అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగాల విషయంలో సహజంగా గుర్తింపు లభిస్తుందని సాంకేతిక విశ్వవిద్యాలయం పతినిధి చెప్పారు పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులలో ప్రవేశాల విషయంలో 24 యూనివర్సిటీలు, ఇనిస్టిట్యూట్‌లు యీ డిగ్రీలను గుర్తించాయని కూడా ఆయన చెప్పారు

కౌన్సిల్ చైర్మన్ ఎన్నిక

(1వ పేజీ తరువాయి

రోజులలోను, తరువాత కూడా దేశానికి శ్రీ వెంకట సుబ్బయ్య చేసిన సేవలను ముఖ్యమంత్రి కొనియాడారు తెలుగు ప్రజలు అభ్యున్నతికి అశేషమైన సేవలు చేసారని శ్రీ వెంగళరావు అన్నారు శ్రీ వెంకట సుబ్బయ్య విధానపరిషత్తు అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామని, సభ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడించగలవని భావిస్తున్నానని ఆయన అన్నారు శ్రీ కృష్ణమా ర్తినాయుడు మాట్లాడుతూ శ్రీవెంకటసుబ్బయ్య నాయకత్వంలో సభగౌరవం పెరుగగలదన్నారు

శ్రీ యు తులు వె. వి. కృష్ణారావు, వి. రామారావు, వి. వెంకటనారాయణ వి పి. రామవాదారి, డి ఎన్. సుబ్రహ్మణ్యం, సయ్యద్ ముజిస్సామ్, శ్రీమతి కమలకుమారి, శ్రీమతి రాజమణి దేవి ప్రభృతులు శ్రీసుబ్బయ్య సేవలను పస్తుతిస్తూ పసంగించారు.

సభ్యులు తనను గూర్చి చెప్పినదానికి కృతజ్ఞతలు చెబుతూ శ్రీ వెంకట సుబ్బయ్య సభ్యుల హక్కులను సభాగౌరవ పతిష్ఠలను కాపాడటానికి కృషిచేయగలనని వాగ్దానం చేసారు

తాను కాంగ్రెస్ సభ్యుడైనప్పటికి ప్రతిపక్షాలు అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి పూర్తి అవకాశం ఇవ్వగలనని కూడా వాగ్దానం చేసారు తనవిధుల నిర్వహణలో పూర్తిగా సహకరించాలని సభ్యులకువిజ్ఞప్తి చేసారు

డిప్యూటీచైర్మన్ ఎన్నిక యీ నెల 4వ తేదీన జరుగుతుందని ఆయన ప్రకటించారు సభాకార్యక్రమాలను రేపు ఉదయం వరకు వాయిదా వేసారు.

షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు ఐ.ఐ.సి. వ్యాపార ప్రాతినిధ్యం

మద్రాసు జూలై 2 (పి టి ఐ)

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఇక నుండి నియమించే డీలర్ల (వ్యాపార ప్రతినిధులలో 25 శాతం మేరకు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతుల వారిని నియమిస్తారు.

కార్పొరేషన్ బ్రాంచి మేనేజర్ శ్రీ సి. వి. రావు నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయం చెప్పారు.

నిరుద్యోగులుగా వున్న ఇంజనీరింగ్ పట్టభద్రులకు, యుద్ధంలో మరణించిన సైనికుల వారసులకు రిటైల్ అవుట్ లెట్లు కేటాయించేటప్పుడు ప్రాధాన్యత ఇస్తామని ఆయన చెప్పారు.

శంకరరెడ్డి అరెస్టుపై ఖండన

సికిందరాబాద్, జూలై 2

అభ్యుదయ ప్రజాస్వామిక విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యుడు, బోలారం జూనియర్ కాలేజీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ శంకరరెడ్డిని బస్సు వారి హెచ్చింపుపట్ల నిరసనగా నిన్న ఊరేగింపునకు నాయకత్వం వహించిన సందర్భంలో అరెస్టు చేయడాన్ని పి డి యస్ యు ప్రధాన కార్యదర్శి శ్రీ శశికుమార్ ఒక ప్రకటనలో ఖండిస్తున్నారు శ్రీ [illegible] రెండు మీటనే కోర్టులో హాజరు పరచాలని ఆయన కోరారు

పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ల మధ్య రెండున్నర లక్షల కాందిశీకుల మార్పిడి

జెనీవా జూలై 2 (యు పి ఐ)

బంగ్లాదేశ్ పాకిస్తాన్ మధ్య 2 లక్షల 41 వేల కాందిశీకుల పరటాయింపును ఐక్యరాజ్యసమితి నేటితో పూర్తి చేసింది

పాకిస్తాన్‌నుండి బంగ్లాదేశ్‌కు 121500 బెంగాలీలను బంగ్లాదేశ్ నుండి 108750 మంది బెంగాలేతరులను పాకిస్తాన్‌కు పరటాయించినట్లు సమితి కాందిశీక వ్యవహారాల కమిషనర్ తెలిపారు నేపాల్ నుండి 10870 మంది బెంగాలేతరులు పాకిస్తాన్‌కు వెళ్ళారు

ఈ కాందిశీకులలో నౌక ద్వారా 9 వేల మందిని పంపారు మిగతావారిని విమానాల ద్వారా పాకిస్తాన్ బంగ్లాదేశ్‌లకు చేర్చారు విమానాల ద్వారా కాందిశీకులను పరటాయించడంలో అమెరికా అధికంగా తోడ్పడినది.

వాకిపల్ల విద్యుచ్ఛక్తి బోర్డుకు 7 లక్షల నష్టం

పాట్నా జూలై 2 (పి టి ఐ)

బిహార్ కాకిపల్ల విద్యుచ్ఛక్తి బోర్డుకు ఏడు లక్షల రూపాయల నష్టం వాటిలినది

కాకిఒక రాగి తీగను నోట కరచుకొని ఎగిరిపోతుండగా విద్యుచ్ఛక్తి తీగెల మధ్య అతిగా చిక్కుకున్నది దాని ఫలితంగా పేలుడు సంభవించి దగ్గరలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తగులబడిపోయింది

బీహార్ రాష్ట్ర విధాన పరిషత్తులో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామసుందర్‌తివారీ ఈ విషయాన్ని చెప్పారు.

కాకి దేవాన్ని నిపుణుల పరీక్షకు పంపడానికి బోర్డు మరో 200 రూపాయలు ఖర్చు చేసింది. జూలై 6వ తేదీ నాడు ఈ వివరాన్ని గురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుంది.

ప్రతీకార చర్యల ప్రతిఘటనకు ఆర్.టి.సి. సిబ్బంది నిరాహార దీక్ష

హైదరాబాద్, జూలై 2

సంఘ పతినిధులపై పాలకవర్గ ప్రతీకార చర్యలు గెకొంటున్నందుకునిరసనగా రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ సిబ్బంది సంఘం, నగరశాఖ సభ్యులు నిన్న ఇక్కడి ఆర్.టి సి కార్యాలయంముందు వరుసవారి నిరాహారదీక్షలు ప్రారంభించారు.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్ అబ్రహాం నిరాహార దీక్షా శిబిరానికి ప్రారంభోత్సవం చేసారు. సంఘం కార్యక్రమాలు కుంటుపడిపోయేట్టు చూడడానికై పాలక వర్గంవారు కార్యవర్గ సభ్యులను బదిలీ చేయడం లేదా ఇతర కక్ష సాధింపు చర్యలకు తలపడడం చేస్తున్నారని ఆరోపించారు

బదిలీల ఉత్తర్వులనువెంటనేఉపసంహరించక పోయినట్టయితే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆటోడ్రైవర్స్ కార్యదర్శి శ్రీ ఎం ఎ. సుభాన్‌హెచ్చరించారు

శ్రీయుతులు ఎన్. సీతయ్య, టి ఆర్. నాయుడు, జేవియర్ జోసెఫ్, చెన్నపరెడ్డి, ఇబ్రాహిం, కె. కృష్ణ, గజపతిరావు నిరాహార దీక్ష వహించారు.

కాంగ్రెస్‌తో సంబంధాల రద్దుకు సి. పి. ఐ. నిరాకరణ

న్యూఢిల్లీ, జూలై 2 (పి టి ఐ)

ప్రయోజనాత్మక పైనరీతిలో వామపక్ష పార్టీల సమావేశం జరిగి, సమిష్టిగా ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని రూపొందించాలంటే, ముందుగా కాంగ్రెస్‌లో "సహకార సంబంధాలు"ను తెంచి వేసుకొనడం అవసరమని సోషలిస్ట్ పార్టీ చేసిన సూచనను మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సి రాజేశ్వరరావు సూచించారు

"మీరు సూచిస్తున్నట్లు ప్రభుత్వంతో సంపూర్ణ సహాయ నిరాకరణకు మేమూ వ్యతిరేకమని స్పష్టంగా తెప్పుతలదాను" అని సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్ లేఖకు వ్రాసిన సమాధానంలో శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు

"ప్రగతిశీలురైన కాంగ్రెస్ వాదులతో స్నేహ సంబంధాలను, ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి" మధ్య వైరుధ్యం ఉన్నదంటే, అగిరించడాలమని ఆయన చెప్పారు

విదేశీ విధానానికి సంబంధించి కానీ ఆంతరంగిక వ్యవహారాలకు సంబంధించి కానీ కొన్ని సమస్యలపై ప్రభుత్వం ప్రగతిశీల వైఖరి అవలంబిస్తే దానిని వ్యతిరేకించడంలో అర్థం లేదని కూడా ఆయన అన్నారు.

ధరల పెరుగుదల, నిరుద్యోగం, అవినీతి సమస్యపై సమిష్టిగా ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయే విధానాన్ని పరిశీలించడానికి వామపక్ష పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచిస్తూ గత నెల 18న తేదిన శ్రీ రాజేశ్వరరావు వ్రాసిన లేఖకు ఇచ్చిన సమాధానంలో శ్రీ సురేంద్ర మోహన్ పెవిధంగా వివరణ కోరారు

"అధికార కాంగ్రెస్‌తో మితవాద కమ్యూనిస్టు పార్టీకి కొంతమేర సహకార సంబంధాలు కల రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు గెకొంటున్న అణచివేత చర్యలను ఉదాహరిస్తూ "అటువంటి పరిస్థితులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమష్టి కార్యాచరణకు పూనుకోవాలనడంలో అర్థం ఏమిటి"ని శ్రీ సురేంద్ర మోహన్ ప్రశ్నించారు

"కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించే ప్రజావ్యతిరేకవిధానాలపైన, ప్రజల ఇక్కట్లను తొలగించడంపైన పోరాటం జరపడంలో "తమపార్టీ ఎవ్వరికీ తీసిపోద"ని శ్రీరాజేశ్వరరావు తమ సమాధానంలో పేర్కొన్నారు

రైల్వేసిబ్బంది సమ్మెతోసహా అసంఖ్యాకమైన పోరాటాలలో తమపార్టీ పాలొన్న విషయాన్ని ఆయన ఈసందర్భంలో ఉదహరించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలస్థానే వామపక్ష ప్రజాస్వామిక పార్టీల, ప్రగతిశీలకాంగ్రెస్‌వాదులతోకూడిన ప్రభుత్వాలను ఏర్పాటుచేయడం తమవిధానంతప్పనిసరిపరిస్థితినిబట్టి కనిపిస్తున్నట్టు మితవాది అభివృద్ధి నిరోధక పార్టీల ప్రభుత్వాలను ఏర్పాటు చేయరంలేదని శ్రీ రాజేశ్వరరావు అన్నారు

ధరల పెరుగుదల, కృత్రిమంగా సృష్టించిన కొరత అక్రమ నిల్వలపై కాకుండా దేశంలోని సెక్యులర్ ప్రజాస్వామిక వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసేందుకు జయప్రకాశ్ నాయకత్వాన సాగుతున్న అభివృద్ధినిరోధక ఉద్యమంపట సోషలిస్టుపార్టీ ఆసక్తి చూపుతున్నదని శ్రీ రాజేశ్వరరావు ఆరోపించారు.

పాట్నా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రాజీనామా

పాట్నా, జూలై 2 (పి.టి ఐ.)

పాట్నా విశ్వవిద్యాలయం వైస్‌చా

లారీటైర్ల కొరతపట్ల అసెంబ్లీలో ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 2

లారీ టైరుకు కొరత ఏర్పడి, బ్లాక్ మార్కెట్‌లో విపరీత ధరలకు లభిస్తున్న పరిస్థితిపట్ల నేడు అసెంబ్లీలో పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తంచేసారు.

రవాణా కమిషనర్ అర్యుడుగా, టైర్ ఉత్పత్తిదారులకూ, లారీ, బస్సు ఆపరేటర్లకూ ప్రాతినిధ్యం వహించే 21 మంది అనధికారులు సభ్యులుగా, టైరు, ట్యూబులు సక్రమంగా పంపిణీ అయ్యేటట్టు చూడడం కోసం రాష్ట్ర స్థాయి సలహా సంఘాన్ని నియమించినట్టు పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ సి హెచ్. వెంకటరావు నేడు శ్రీ కె రంగదాసు ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీయుతులు కే. రంగదాసు, వి. శ్రీకృష్ణ, ఎ. శ్రీరాములు, వెంకట సత్యనారాయణ, ఎమ్ నాగిరెడ్డి మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ టైర్ల పంపిణీ కేంద్ర ప్రభుత్వం అజమాయిషీలో ఉందని మంత్రి చెప్పారు. సక్రమ పంపిణీ జరిగేటట్టు రాష్ట్ర ప్రభుత్వం తనకు సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

సంహాసంవంసరిగా పనిచేయడంలేదనీ టైరను బ్లాక్ మార్కెట్‌లో విపరీత ధరలకు అమ్ముతున్నారనీ సభ్యులు విమర్శించారు.

ప్రముఖ చిత్రకారుడు సి.రత్నయ్య మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూలై 2

ప్రముఖ చిత్రకారుడు, శిల్పి శ్రీ సి. రత్నయ్య గత వారం ఇక్కడ మృతి చెందారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వలలిత కళల కళాశాలలో అధ్యాపకుడుగా పనిచేసి రిటైరయిన శ్రీ రత్నయ్యకు న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ చిత్రకళా ప్రదర్శనలో పెక్కు బహుమతులు లభించాయి. గాంధీజీ ఇతర జాతీయ విగ్రహాలన్నిటినీ ఆయన రూపొందించారు.

శ్రీరత్నయ్యకు భార్య నలుగురుకుమార్తలు, ఐదుగురు కుమారులు ఉన్నారు.

ఆడిటర్లకు ప్రధాన న్యాయమూర్తి హితవు

హైదరాబాద్, జూలై 2

ఆడిటర్లు తమ విధ్యుక్త ధర్మాలను నిర్వహిస్తున్నప్పుడు సమాజంపట్ల తమకు గల బాధ్యతలను విస్మరించరాదనిహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఓబుల్ రెడ్డి కోరారు.

ఆడిటర్లు కేవలం వ్యక్తుల సమస్యలపైనే గాక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గురించికూడా క్షుణ్ణంగా పరిశీలించి తగు సలహాలివ్వాలని శ్రీ ఓబుల్ రెడ్డి సూచించారు.

చార్టర్ అకౌంటెంట్ల సంస్థ రజతోత్సవాల సందర్భంలో జరిగిన సమావేశంలో పసంగిస్తూ శ్రీ ఓబుల్ రెడ్డి పై విధంగా సలహా ఇచ్చారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం.ఆనందం అంతకుముందు ప్రధాన న్యాయమూర్తికి స్వాగతమిస్తూ ఈ వృత్తిలో శిక్షణపొంది పట్టభద్రులై నిరుద్యోగులుగా ఉన్నవారికి పని చూపించడానికి ఏదైనా చర్యలు గైకొనాలని సూచించారు.

బూర్గంపహాడ్‌లో స్టేట్ బ్యాంకుకు కొత్త భవనం

భద్రాచలం, జూలై 2 (పి టి ఐ)

బూర్గం పహాడ్‌లో లక్షా 25 వేలరూపాయల వ్యయంతో నిర్మించిన హైదరాబాద్ స్టేట్ బ్యాంకుశాఖ భవనానికి జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ వి. కె అగ్నిహోత్రి ఇటీవల ప్రారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ జె. సీతారామయ్య అధ్యక్షత వహించారు. బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రీ ఎస్. వి. దారి ప్రసంగించారు

కచ్చతీవు బదలీపై వ్యతిరేక ఆందోళన

జనసంఘ నాయకుడు డాక్టర్ స్వామి ప్రకటన

బెంగుళూరు, జూలై 2 (పి.టి.ఐ.)

శ్రీలంకకు కచ్చతీవును బదలిచేయడం పట్ల వ్యతిరేకం రాజ్యాంగ వ్యతిరేకమని తమిళనాడు విధానసభను వెంటనే సమావేశపరచి ఈ ప్రతిపాదనను వ్యతిరేకించుచూ తీర్మానం చేయాలని జనసంఘం రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి నినాదోరారు

కేంద్రప్రభుత్వం తమిళనాడు ప్రతిపాదనను సమ్మతించకపోతే తమిళనాడు ముఖ్యమంత్రి విధానసభను రద్దు చేయించి ఈ సమస్యపై తిరిగి ప్రజలనుండి తీర్పు మదతును పొందాలని డాక్టర్ స్వామి ఇక్కడ పత్రికావిలేకరులతో అన్నారు.

కచ్చతీవు ఇదివరకే చేసుకున్న ఒప్పందాన్ని పదిరోజులలోగా రద్దు చేసుకోవాలని పనులు కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇవ్వాలని కేంద్రం అనిధంగా చేయకపోతే వాలంటీర్ దళాన్ని ఏర్పరచి అదీనిబదలిని ప్రతిఘటించాలని డాక్టర్ స్వామి కోరారు.

ఈబదలీని నిరోధించడంలో తమిళనాడు ప్రముఖ పాత్రను వహించలేక పోయిందని జనసంఘం ఈ ఉద్యమానికి నాయకత్వం వహించి పార్లమెంటులో ప్రధానిపై అశేషం నన తీర్మానాన్ని ప్రతిపాదించగలదని ఆగస్టు 15వ తేదీని కచ్చతీవు దినంగా జరిపి అనాడు భారతదేశం నుండి ఆ దీవికి వాలంటీర్లను పంపగలదని వారు ఆలోజు అక్కడ గడుపుతారని ఆయన అన్నారు,

కచ్చతీవు మార్చిడి జాతీయ వ్యతిరేక చర్య అని, జనావాసం లేని దీవి కావున దానిని ఇచ్చివేయవచ్చునే వాదన సహేతుకంగా లేదని సరయినది కాదని అధ్యాయుణ స్థావరాన్నీ ఏర్పరచడానికై శ్రీలంక అదీనిని ఏదైనా ఆ గరాజ్యానికి కొలుకు ఇవ్వవచ్చని డాక్టర్ స్వామి అన్నారు.

ఈ దీవిని శ్రీలంకకు బదలీచేసున్నట్టు పకటనచేసిన సమయం కూడా కుట్రవలె ఉన్నదని ఒక సంవత్సరం కితం విదేశ వ్యవహారాల సహాయమంత్రి సురేంద్రపాల్ రాజ్యసభలో కచ్చతీవు భారత దేశానికి చెందినదని భారతదేశం హక్కును నిరూపించడానికి తగిన పత్రాధారాలున్నాయని స్పష్టంగా ప్రకటించారు. పార్లమెంటు ఇంకొక మూడు వారాలలో సమావేశం కానుండగా ఈ ఒప్పందాన్ని త్వరిపడి చేసుకొనవలసిన అవసరం ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు.

వైద్య విశ్వవిద్యాలయంపై వైస్ చాన్సలర్ల పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 2

రాష్ట్రంలో వైద్యశాస్త్ర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడానికి సంబంధించిన వివిధ విషయాలను గురించి ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు, ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తారని వైద్య - ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు విధానసభలో పేర్కొన్నారు

ముగురు వైస్‌చాన్సలర్లతోనూ ఇటీవల సమావేశమైనప్పుడు తాను సూచన చేసినట్టు ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఆర్థిక అవకతవకలతో సహా, వైద్యవిశ్వవిద్యాలయానికి సంబంధించిన వివిధ అంశాలను వైస్ చాన్సలర్లు పరిశీలిస్తారనీ తుది పరిశీలన నియమకోసం తనకు వైస్ చాన్సలర్లు నివేదిక సమర్పిస్తారని శ్రీరాజమల్లు వివరించారు.

1973 డిసెంబర్ ఆఖరుకాలానికి రాష్ట్రంలో 1850 మంది నిరుద్యోగులైన వైద్యశాస్త్ర పట్టభద్రులు ఉన్నట్టు ఆయన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేసారు.

రాష్ట్రంలోని వైద్య-ఆరోగ్య సర్వీసులకు గాను, సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా 1971 ఏప్రిల్ నుండి 1115 మంది వైద్య పట్టభద్రులను ఎంపికచేసినట్టు శ్రీ శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేసారు. వీరిలో 531మందిని ఉద్యోగాలకు నియమించారు మిగతా వారిని "వెయిటింగ్ లిస్టు"లో ఉంచారు.

ఐదులక్షల ఉద్యోగాల పథకం క్రింద, గ్రామీణ పాంతాలలో చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడానికిగాను 250 మంది పట్టభద్రులకు ప్రభుత్వంనహాయంచేస్తుంది

వైద్యకళాశాలల నుండి యేటా 1130 మంది పట్టభద్రులౌతున్నారని, దాంతో ప్రభుత్వ యేటా 800 మందిని మాత్రమే తీసుకొన గలుగుతున్నదనీ మంత్రి వివరించారు.

ఢిల్లీలో ఆంధ్రయువతుల చిత్రకళా ప్రదర్శన

న్యూఢిల్లీ, జూలై 2 (పి టి ఐ)

వివిధకోణాల్లో జీవితాన్ని చిత్రించిన చిత్రకళా ప్రదర్శనకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ రామనివాసీమిర్దా నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేసారు.

హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు యువ చిత్రకారిణులు శ్రీమతి సుకలివాణి, కుమారీ విజయ, కుమారి లలితశోభి రూపొందించిన 25 కళాఖండాలను ఈ ప్రదర్శనలో ఉంచారు వీరిలో మొదటి ఇద్దరు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు కుమార్తెలు.

ఈ చిత్రకారిణులకు "ఉజ్వలమైన భవిష్యత్తు" ఉన్నదని ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసిన మిర్దా అన్నారు.

ప్రదర్శనలోని 25వి తాలలో తొమ్మిది చిత్రాలను శాస్త్రీయ సంగీతం అందే రాగాలను ఆధారం చేసుకొని చిత్రించారు.

ఈ నెల 7వ తేది వరకు ప్రదర్శన కొనసాగుతుంది.

తిరుమల రెండవఘాట్ రోడ్డుపై సెప్టెంబర్‌లో రాక పోకలు ప్రారంభం

హైదరాబాద్, జూలై 2 (పి టి ఐ)

తిరుపతి నుండి తిరుమల కొండపైకి నిర్మిస్తున్న రెండవ ఘాట్ మార్గంలో వచ్చే సెప్టెంబర్ నెలలో బహ్మోత్సవాల సమయంలో రాకపోకలు ప్రారంభిస్తామాయని దేవస్థానం చైర్మన్ శ్రీ సి. అన్నారావు నిన్న విలేకరులకు చెప్పారు.

ఇంకా ఎక్కువ బస్సులు నడపడానికి పథకాలు జరుగుతుండా నివారించడానికిగాను "వన్ వే ట్రాఫిక్" పద్ధతిలో దానికి ఇలా రెండవఘాట్ రోడ్డు నిర్మించుతున్నట్టు ఆయన వివరించారు

తిరుమల అభివృద్ధిని గూర్చి పరిశీలించడానికి ఆగస్టు నెలలో ఇంజనీర్ల సమావేశం ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ సంవత్సరంగా ఇప్పటికే పథకాలను మంజూరు చేసినట్టు కూడా ఆయన చెప్పారు.

యాత్రీకులకు పరిశుభ్రంగా ఆహారం పాకెట్ విక్రయం, చెప్పుల గుర్తింపు, మూగవారికి, వృద్ధులకు శరణాలయాలు నిర్మించడం, మైసూరులోని రామకృష్ణమిషన్ స్కూలు మాదిరిగా తిరుపతిలో ఆశ్రమ పాఠశాల నిర్మించడం, పేదల వివాహానికి సౌకర్యాలు కల్పించడంమంటి పథకాలు త్వరలో మంజూరు చేయనున్నట్టు కూడా శ్రీ అన్నారావు చెప్పారు.



జనతా బజార్

నాణ్యమైన ఉత్పత్తులు, అత్యంత అధునాతనమగు విలాస వస్తువులకు సరసమైన ధరల బజారు-అన్నీ ఒకే ప్రదేశంలో లభిస్తాయి - అన్నీ ఒకే ప్రదేశంలో లభిస్తున్నప్పటికీ, ప్రతి కౌంటరు ఒక షాపు-ప్రతి ఐటమునకు అట్టి షాపులు వందల కొలదీ గలవు.

అన్నీ అధునాతన ఫ్యాషనులలో మిల్లుల మరియు హేండ్లూమ్ వస్త్రాలు మరియు గార్మెంట్లు మఫత్‌లాల్ రెడీమేడ్ షర్టులు, జూయలరీ, గృహ మరియు కార్యాలయాలకు పనికి వచ్చే వస్తువులు, ఫర్నిషింగులు మరియు విడింగులు, ఫర్నిచరు, కాస్మెటిక్స్, పెర్ఫ్యూమరీ, స్టేషనరీ, కట్లరీ, పాత్ర సామానులు, ప్రయాణ వస్తువులు, కళ్ళజోళ్ళు, బహుమతి వస్తువులు, పుస్తకాలు మరియు పీరియాడికల్స్, ఆహార పదార్థాలు మరియు ఆహార ఉత్పత్తులు గడియారాలు, మరియు వాచీలు, పాదరక్షలు, పుగమలకు ట్రైలరింగ్, మరియు వివిధ షేడ్‌లలో స్కూలు యూనిఫారాలకు రేస్‌మెంట్లు—ఒక మాటలో చెప్పాలంటే సాగిసైన అధునాతన బజారు—ఉచితంగా కళ్ళు పరిశీలింపబడును.

నేడే విచ్చేయండి!

janata bazzar®

జనతా బజార్

—ఒక షాపింగ్ ప్యారడైజ్—

నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాదు-500001

అందరికీ ఒకే సరసమైన ధర!

నిపుణులగు మా పని వారిచే మేము గ్యారంటీగల వాచీ రిపేరింగ్‌ను నిర్వహించెదము

DGSD

DIRECTORATE GENERAL OF SUPPLIES & DISPOSAL

1974 జూలై మాసానికి వేలం కార్యక్రమం

ఢిల్లీ ప్రాంతం

1. 8-7-1974 ఉదయం 10-00 గంటలకు వి. ఎస్. డి. టీలు. కార్ విల్లిస్-52నం. మరియు ఎల్ వై 8 టన్ టి ఎం బి-29 నం.
2. 10-7-1974 ఉదయం 11.00 గంటలకు రావల్పిండి ఫ్లోరిమిల్స్, హైదరాబాద్‌లో. ఎ తరగతి సంచులు-90,000, సి తరగతి సంచులు-15,000, డి డ జ్యూట్ సంచులు 40,000 మరియు ఇనుప హాంబులు మరియు కొయ్యపెట్టెలు బాలీడ్యూలు వగైరాలు.
3. 12-7-1974వ తేదీ ఉదయం 11-00 గంటలకు సి. ఓ. డి, ఆగ్రాలో. కండెన్సరు, ఏంటిమోనల్ యూనిట్లు, పాకిష్ స్కాప్, హెడ్ అస్సీ అంపియర్స్ పంపింగ్ సెట్లు రికార్డర్ ఏరియల్ ఫీడర్సు ఆసిలేటర్స్, టెలిగ్రాఫ్ ఫిల్టర్ యూనిట్, ల్యాంప్ స్ప్రింగ్ కనెక్టర్స్, కారీర్ సెట్స్ పంచెస్ స్టాప్ అస్సీ, కేసినోన్, క్యారియర్స్ సెల్స్ కనెక్టర్ సిగ్నల్, ఏరియల్ వారియా టీటర్ అండ్ ఫీడర్ వగైరా
4. 15-7-1974 మరియు 16-7-1974 ఉదయం 9-30 గంటలకు (రెండు రోజులు) సి ఓ డి; ఢిల్లీకేంట్. ఎం. టి. స్పేర్లు
5. 22-7-1974 ఉదయం 10.00 గంటలకు ఒ.టి.జి పఠాన్‌కోట్. వివిధ రకాల వాహనాలు
6. 25-7-1974 ఉదయం 10-30 గంటలకు టెలికమ్యూనికేషన్ ఫ్యాక్టరీ, జబల్పూర్‌లో ఇంక్ డాస్-82170 కి గా ఎం.ఎస్. షీట్లు 1,17,904కి.గా.
7. 26-7-1974 ఉదయం 10-30 గంటలకు సి.ఓ.డి చిహిమాకి మోటార్ సైకిళ్ళు-15నం. ఎల్ వై 10టన్‌మాక్-2 నం. ఆర్ కె I టన్ 4×4 ఎన్.ఎస్ ఎస్. అండ్ డాడ్జి 8 నం. ఫారెల్ బెంగ్స్, బాలెస్‌క్యాప్, స్టాంప్ వగ్గ రాలకు వాపర్ రబ్బర్లు.
8. 29-7-1974 మరియు 30-7-1974 ఉదయం 9-30 గంటలకు (రెండు రోజులు) సి.వి.డి. ఢిల్లీకేంట్ మోటారు సైకిళ్ళు ఆర్/ఎన్ ఫీల్, 89 నం. కార్ విల్లిస్-40నం. ఎల్. వై. 10 టన్‌మాక్-16నం
9. 31-7-1974 ఉదయం 9-30 గంటలకు సి వి డి ఢిల్లీ కాంట్‌లో ఎల్ వై 8టన్ఎస్/ఎం-1 నెం.టి వై టన్ ఎన్ ఎస్ ఎస్-8నం, కారెవిల్లిస్-42 నం.మరియు ఎల్ వై 10 టన్‌మాక్ 20నం.

వివరాలకు ప్రభుత్వ వేలందార్లను సంప్రదించండి మెసర్ నయదార్‌మాల్ జైకృష్ణన్, ఎ-455, డిఫెన్స్‌కాలనీ, న్యూఢిల్లీ ఐటము నెం. 1) మెసర్స్ మోహన్‌లాల్ అండ్‌కంపెనీ, పి-18, సౌత్ఎక్స్‌టెన్షన్ పార్ట్-II, న్యూఢిల్లీ (ఐటము నెం 2,3 మరియు) 5లకు మెసర్స్ పతాన్‌సింగ్ కాల్‌రాఅండ్ సన్స్, 5 భగవాన్‌దాస్ హౌస్ లాక్ గురుద్వారారోడ్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ (ఐటము నెం 4కు మెసర్స్ జె ఆర్ బషేషార్‌నాథ్, 6107, ఖారిబోలి, గాలి బతాషాన్, ఢిల్లీ. ఐటమునెం.6మరియు7) మెసర్స్ కానాల్‌సన్స్ అండ్ కంపెనీ, సి-1 జంగ్‌పూర్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ (ఐటము నెం 9)

కలకత్తా ప్రాంతం

1. 11-7-1974వ తేదీ మధ్యాహ్నం 8.00 గంటలకు భారత ప్రభుత్వం మింట్ ఆలిపూర్, కలకత్తా

నాన్‌ఫెరస్ స్క్రాప్స్

2. 18-7-1974 మధ్యాహ్నం 1-30 గంటలకు మరియు 19.7.1974వ తేదీ ఉదయం 9-00 గంటలకు సెంట్రల్ వేహికల్‌డిపో, పానాగాల్ (వెస్ట్ బంగాల్) వాహనాలు టాటా; మాక్, జీపులు వగైరాలు.
3. 25-7-1974 ఉదయం 10-00గంటలకు ఇఎన్‌డి(ఎం) కంటోనార (వెస్ట్ బంగాల్)

కేటర్ పిల్లర్ స్పేర్ భాగాలు

వివరాలకు ఏదుత్వ వేలందారనుసంప్రదించండి

*మెసర్స్ గోపీచంద్ అండ్ సన్స్, 42 గణేష్ సేహెచ్ అవెన్స్, కలకత్తా-13 (ఐటము నెం 1 *మెసర్స్‌పర్స్ అండ్ కంపెనీ, 161 దర్మాటుల్లా స్ట్రీట్, కలకత్తా-13 (ఐటము నెం. 2కు) *మెసర్స్ ధర్మపాల్ తండా అండ్ సన్స్, 8 హాదన్ స్ట్రీట్, కలకత్తా-13 (ఐటము నెం. 3)

బొంబాయి ప్రాంతం

26-7-1974వ తేదీ ఉదయం 10.30 గంటలకు, సెమినరీ హిల్స్ స్టోర్స్ డిపో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నాగపూర్. డ్రిల్లింగ్ రిగ్, ఇంజనుతో రష్యన్ డ్రిల్లింగ్ మెషీన్, హెవీ డ్యూటీ కీడ్ స్క్రిడ్, పౌండెడ్ డ్రిల్ మరియు డీసెల్ ఇంజన్లు మొత్తం 11 నెం. వివరాలకు ప్రభుత్వవేలందార్లను సంప్రదించండి * మెసర్స్ శంకర్ రాజు చంద్రఅండ్ బ్రదర్స్, 128 మహాత్మా గాంధీ రోడ్, పూనా, బాంబే- 40 పాస్పోర్ట్ చాంబర్ ఎన్జీన్యూ డాక్టర్ డి. ఎస్. రోడ్, బొంబాయి-1.

మద్రాసు ప్రాంతం

1. 11-7-1974 ఉదయం 10-00 గంటలకు. సెంట్రల్ వేహికల్ డిపో, అవడి. కార్ విల్లిస్ [illegible] యటిస్ [illegible] 2. [illegible] 4×4, విల్లిస్, డాడ్జి, [illegible] ×2 ఐడిహోర్ అండ్ అంబులెన్స్ [illegible] 4×4 రవర్లిట్ (ఐటం 09 నం.)
2. 17-7-1974 ఉదయం 11.00గంటలకు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా. ఇంటి నెం. 6-1-72, లక్డీకాపూల్, హైదరాబాదు. కార్ విల్లిస్, విల్లిస్ పిక్ అప్ వ్యాన్, విల్లిస్ స్టేషన్ వాగన్, డాడ్జి ట్రక్ (మొత్తం 24 నం.)

వివరాలకు ప్రభుత్వ వేలందార్లను సంప్రదించండి.

*మెసర్స్ ముర్రే అండ్ కంపెనీ, నెం. 5, తంబుచెట్టి వీధి, మద్రాసు-1 (ఐటము నెం. 1) మెసర్స్ చంద్రమజీ అండ్ కంపెనీ, 117, ఆర్మేనియన్ వీధి, మద్రాసు-1(ఐటమునెం 2కు)

షరతులు మరియు నిబంధనలు :-

ఎట్టి కారణం చూపకుండా రద్దు చేయుట/మార్పు సాధారణంగా పెనేలం కార్యక్రమం జరుగుతుంది. అమ్మకము ఒప్పంద షరతులు, పదేశాలు వగైరాలు మరియు వేలంకు సంబంధించి కేటలాగులను సంబంధించిన వేలందార్ల నుండి నేరుగా పొందవచ్చును అమ్మకాలన్నీ 'ఏజ్ ఈజ్ వేర్ ఈజ్' బేసిస్‌పై జరుగును స్టోర్స్‌ను వేలంకు రెండు రోజులముందు మాత్రమే తనిఖీ చేసుకోవచ్చును.

Delhi • Bombay • Calcutta • Madras

DGSD

dasp 74/139

గొప్ప సువర్ణ వశాశము

స్త్రీలకు, పురుషులకు - పెండ్లి అయిన వారు, పెండ్లి కానివారు డాక్టర్ చౌదరి (Sexologist) సంప్రదించండి.

దాంపత్య జీవితము సుఖమయం చేసుకొనండి.

సమయము: ఉ 9 నుండి మ 12-30 వరకు మరియు సా 5-00 నుండి రాత్రి 8-30 వరకు.

రాయల్ డిస్పెన్సరి

మొదటి అంతస్తు, నవరంగ్ టాకీస్ ఎదుట హైదరాబాద్.

ప్రకటన

కంటోన్మెంట్ 1966 ఎలక్టోరల్ (సవరించిన) నిబంధనలలోని 8వ నిబంధనలో కోరబడిన ప్రకారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రిలిమినరీ ఎలక్టోరల్ రోల్స్‌ను సికింద్రాబాదు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో పదుంచబడినవని ఇందుమూలంగా కంటోన్మెంట్ ప్రజలకు తెల్యజేయడమైనది. కంటోన్మెంట్ ఓటర్ల ప్రిలిమినరీ ఎలక్టోరల్ రోల్స్ పైకార్యాలయంలో 19-7-74వ తేదీవరకు ఉదయం 11 నుండి 4 గంటలవరకు తనిఖీ నిమిత్తం ఉంచబడును. క్షయములు మరియు ఆక్షేపణలు స్వీకరించుటకు ఆఖరు తేది 19-7-74.

సం/-

కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

టిఇ శ్రీనివాసన్

నెం. 2090,

కంటోన్మెంట్ బోరు కార్యాలయము

సికింద్రాబాదు. తేది 1-7-74.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్‌బోరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్

ప్రకటన

1974 ఆగస్టులో సెక్రటరీ స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు దిగువ తెల్పిన ప్రభుత్వ డిప్లొమా పరీక్షలను నిర్వహించెదరు పరీక్షఫీజులతో నిర్ణీత పారాలో దరఖాస్తులు సంబంధిత ప్రిన్సిపాల్స్‌కు 10-7-74వ తేదీలోగా చేరాలి. గడువు తేదీకి తదుపరి వచ్చినదరఖాస్తులు లేదా అసంపూర్తి లేదా ఏవిధంగానైనా సక్రమంగా లేనట్టి దరఖాస్తులు పూర్తిగా తిరస్కరింపబడును.

1. కమర్షియల్ ప్రాక్టీసులో రిపైజుడ్ స్కీమ్ రెండుసంవత్సరాల డిప్లొమా కోర్సు మొదటి సంవత్సరం పరీక్ష.
2. కమర్షియల్ ప్రాక్టీసు (రిపైజుడ్ స్కీమ్)లో రెండుసంవత్సరాల డిప్లొమా కోర్సు ఆఖరి సంవత్సరం పరీక్ష
3. కమర్షియల్ ప్రాక్టీసు (ప్రాక్టిసిలబస్)లో రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సు ఆఖరి సంవత్సరం పరీక్ష.
4. డ్రెస్ మేకింగ్ మరియు కాస్ట్యూమ్ డిజైన్‌లలో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులో రెండవ సంవత్సరం పరీక్షలు.
5. డ్రెస్ మేకింగ్ అండ్ కాస్ట్యూమ్ డిజైనులలో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులో ఆఖరి సంవత్సరం పరీక్ష.

పై తెల్పిన పరీక్షలు 20-8-1974వ తేదీ నుండి ప్రారంభమగును.

నిర్ణీత దరఖాస్తు పారాలను సంబంధించిన పాలిటెక్నిక్ లేదా ఇనిస్టిట్యూట్ల ప్రిన్సిపాల్స్‌నుండి పొందవచ్చును.

సం/-సి.హెచ్ ఎన్.బి శర్మ

సెక్రటరీ

స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్

ఆం. ప్ర, హైదరాబాద్

(DIPR & T: 312/74)

విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణానికి నిధుల కొరత ఉండదని హామీ

విజయవాడ, జూలై 2

విజయవాడ సమీపంలో ఇబ్రహీంపట్నంవద్ద నిర్మిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణం ఐదవ పంచవర్ష కాలంలో పూర్తవుతుందనీ, ప్రధానమంత్రి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పటినుండి ప్రాథమిక నిర్మాణం పనులు కొనసాగుతున్నవనీ కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న ఇక్కడ చెప్పారు

తిరుపతినుండి హైదరాబాద్‌కు వెడుతూ గన్నవరం విమానాశ్రయంవద్ద ఆగిన సందర్భంలో ఆయన పై విషయం చెప్పారు.

నిధులకు కొరత ఉండదనీ, ప్రాజెక్టు పనులు అనుకొన్న ప్రకారం కొనసాగుతాయనీ పంత్ హామీ ఇచ్చారు.

ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి 1200మెగావాట్ల విద్యుదుత్పాదనశక్తి నెలకొనిఉంటుందని ఆయన చెప్పారు.

1979 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రహమతుల్లాఖాన్ తెలియజేసారు.

విద్యుత్ ఉత్పాదక కేంద్రం యంత్రాలను రష్యాదరనే విషయంలో, కృష్ణానది నుండి కాలువ ప్రవ్యదం ద్వారా ఒక పద్ధతిని అనుసరించనున్నట్టు ఆయన తెలియజేసారు. స్థంభాలలాంటి కట్టడాలు నిర్మించడం ఈ పద్ధతిలో ఒకవిశేషం. ఈ పద్ధతి ఫలితంగా రెండున్నర కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని ఆయన తెలియ జేసారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ దనుమోలు వెంకటరావు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ రాజారామ్ కూడా కేంద్రమంత్రి వెంట ఉన్నారు.

శ్రీశైలంప్రాజెక్టు విస్తరణకు రాయలసీమ నాయకులవిజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 2 (పి.టి.ఐ

రాయలసీమ, నెల్లూరులోని దుర్భిక్ష వెనుకబడిన ప్రాంతాలకు నీటివనరులు సమకూర్చడానికి వీలుగా శ్రీశైలం ప్రాజెక్టును విస్తరించాలని కోరుతూ ఆ ప్రాంతాలకు చెందిన 53 మంది నాయకులు కేంద్ర జల, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె. సి. పంత్‌కు నిన్న ఇక్కడ ఒకమెమొరాండం సమర్పించారు.

నాగార్జున్‌సాగర్ వెడుతూ శ్రీ పంత్ ఇక్కడ కొద్దిసేపు ఆగినప్పుడు వారు ఈ మెమొరాండం సమర్పించారు.

నీటివనరుల సౌకర్యాలకల్పనకుచర్యలు గైకొనక పోయినట్టయితే ఈ ప్రాంతాలు మెట్ట ప్రాంతాలుగా మారే ప్రమాదమున్నదని మెమరాండంలో పేర్కొన్నారు

రాయలసీమలోని నాలుగు జిల్లాలు నెల్లూరుజిల్లాకు చెందిన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్తుల అధ్యక్షులు ఈ మెమరాండంపై సంతకాలు చేసారు.

కార్మిక నాయకుని ప్రాగ్ ప్రయాణం

హైదరాబాద్, జూలై 2

చెకొస్లావేకియా రాజధాని ప్రాగ్‌లో జరుగనున్న ఆసియా కార్మిక నాయకుల గోష్ఠిలో పాల్గొనడానికై 3వ తేదీనఇక్కడి నుండి బయలేరనున్న కార్మికనాయకుడు శ్రీ ఎం. నర్సిములుకు బయో కెమికల్ సింథటిక్ పాడక్టు వర్కర్స్ యూనియన్ మనంగా వీడ్కోలు ఇచ్చినది విధాన పరిషత్ సభ్యుడు శ్రీ లక్ష్మీసారయ్య గుంటిపల్లి వీడ్కోలు సభకు అధ్యక్షత వహించారు

గిడ్డంగుల సంస్థలో సమ్మెలపై నిషేధం

న్యూఢిల్లీ, జూలై 2

కేంద్ర గిడ్డంగుల సంస్థకు చెందిన గిడ్డంగులు, కార్యాలయాలు, ఇతర పనిస్థలాలలో పారిశ్రామిక వివాదాలమూలంగా జరిగే సమ్మెలపై కేంద్రప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిషేధం ఆరు నెలలపాటు అమలులో ఉంటుంది. పదార్థజీవనానికి అత్యంత అవసరమైన సరఫరాలకు, సేవలకు అంతరాయం కలుగకుండా చూచేందుకు కేంద్రప్రభుత్వం ఈచర్య తీసుకొన్నది.

జీడిమట్ల బ్రాంచి పోస్టుమాస్టర్‌కు జైలుశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 2

బషీరాబాద్‌లోని జీడిమట్ల పోస్టాఫీసు, బ్రాంచి పోస్టుమాస్టర్‌కు మొదటి అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి శ్రీ రాఘవరావు రెండ

తేదీ 28-6-1974

టెండర్ నోటీసు ప్రకటన నెం. 4/74-75

వివిధ తెలిపినవి గల లంకు రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు పనులు చేపట్టేందుకు క్యూబిక్ కాంట్రాక్టర్లు, జిల్లాపరిషత్, ఆదిలాబాద్ చే సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం	పనిపేర	టెండరు షెడ్యూలు ఖరీదు	సేల్స్ టాక్స్	ధరావతు పెకం	గడువు	కాంట్రాక్టు స్వభావము
2		3	4	5	6	7
1	ఆసిఫాబాద్ తాలూకా కాంకిడిలో కార్యక్షేత్ర క్వార్టర్ల నిర్మాణము మరియు పి హెచ్ సి బాక్ పొడిగింపు (4వ పిలుపు)	10.00	0.80	1,064/-	2నెలలు	ఎల్.ఎస్
2	ఆసిఫాబాద్ తాలూకా కాంకిడిలో పాలు ఎత్తుకే ఎల్ ఎస్ మిడ్ వైఫ్‌కు ఇంటిక్వార్టర్లనిర్మించుటకు	10.00	0.80	968/-	"	"
3	మధోల్ తాలూకా మధోల్‌లో ఆశ్రమం స్కూలు భవనము నిర్మించుట (7వ పిలుపు)	10.00	0.80	1,000/-	"	"
4	భోర్ తాలూకా జాతెర్లలో ఆశ్రమ స్కూలు భవనము నిర్మించుట (మిగిలినపని) (8వ పిలుపు)	10.00	0.80	1,250/-	"	"
5.	ఆసిఫాబాద్ తాలూకా వెర్గిలో ఆశ్రమ స్కూలు భవనము నిర్మించుట (7వ పిలుపు)	10.00	0.80	1,250/-	"	"
6	మధోల్‌తాలూకా బాసర్‌లో షెడ్యూలు కులాల హాస్టలు భవనము నిర్మించుట (8వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
7.	మధోలుతాలూకా కుబీర్‌లో షెడ్యూలు కులాల హాస్టలు భవనము నిర్మించుట (8వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
8.	నిర్మల్ తాలూకా నర్సాపూర్‌లో షెడ్యూలుకులాల హాస్టలు భవనం నిర్మించుట (మిగిలినపని)(8వపిలుపు)	15.00	0.45	1,500/-	"	"
9	ఆసిఫాబాద్ తాలూకా తిర్యానిలో మెడికల్ ఆఫీసర్ భవనము నిర్మించుట (8వ పిలుపు)	10.00	0.80	675/-	"	"
10.	ఆసిఫాబాద్ తాలూకా తిర్యానిలో ఎ. ఎన్ మిడ్ వైఫ్‌కు ఇంట క్వార్టర్లు నిర్మించుట	10.00	0.80	750/-	"	"
11	జైనూర్ తాలూకా [illegible]లో షెడ్యూలు కులాల హాస్టల్ భవనము నిర్మించుట [illegible] పు)	10.00	0.80	900/-	"	"
12	లక్సెట్టిపేట షెడ్యూలు [illegible] భవనం (8వ పిలుపు)	10.00	0.80	750/-	"	"
13	ఆదిలాబాద్ [illegible] విద్యార్థులకు షెడ్యూలు కులాల హాస్టల్ భవనము నిర్మించుట (మిగిలిన పని) (7వ పిలుపు)	10.00	0.80	1,000/-	"	"
14.	ఉట్నూరు తాలూకా రాసిమెట్టలో ఆశ్రమ స్కూలు భవనము నిర్మించుట (2వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
15	ఆసిఫాబాద్ రంగిగూడాలో ఆశ్రమ స్కూలుభవనము నిర్మించుట (2వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
16.	ఆసిఫాబాద్‌తాలూకా తిర్యానిలో ఆశ్రమ స్కూలు భవనము నిర్మించుట 2వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
17.	సిరిపూర్ తాలూకాకాటూపాల పట్నంలో ఆశ్రమ స్కూలు భవనము నిర్మించుట (2వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
18.	సిరిపూర్ తాలూకా కిష్టాపురులో ఆశ్రమ స్కూలు భవనము నిర్మించుట (2వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
19.	ఆసిఫాబాద్‌లో బాలికా హాస్టలు భవనము మరియు మాట్రన్ క్వార్టరు నిర్మించుట (2వ పిలుపు)	15.00	0.45	1,500/-	"	"
20	సిరిపూర్ తాలూకా రెల్వే స్టేషను నుండి సిరిపూర్ టౌన్‌వరకు బిటి రోడు నిర్మించుట (8వ పిలుపు)	5.00	0.15	625/-	—	12
21.	లోన్ తాలూకా బన్‌సాంద్ నుండి అబాదిలోన్ వరకు స్పెషల్ రిపైరు (8వ పిలుపు)	10.00	0.80	750/-	"	12
22	లక్సెట్టిపేట తాలూకాలో గామ రోడునుండి పోతపలి వరకు స్పెషల్ రిపైరు	10.00	0.80	750/-	"	12
23	లక్సెట్టిపేట తాలూకా గామ రోడునుండి గొల్లకొండ వరకు పత్యేకరిపైరు	10.00	0.80	870/-	"	12
24	లక్సెట్టిపేట తాలూకా కిన్నూరులో ఆశ్రమ స్కూలుభవనము నిర్మించుట	15.00	0.45	1,500/-	"	ఎల్.ఎస్.
25.	చిన్నూరు నుండి పేదమన పల్లి వరకు (2వ పిలుపు) బ్రిడ్జి [illegible] పాలంగాగుకు మీదుగా సర్ [illegible] పుబిల్ [illegible]ను నిర్మించుట	25.00	0.75	3,750/-	6నెలలు	ఎల్.ఎస్
26	ఆదిలాబాద్ నుండి తల్లడాగు వరకు రోడు పై లోలెవెల్ కాజ్‌వే [illegible] ఉంతంబాగు నిర్మించుట (2వ పిలుపు)	25.00	0.75	2,900/-	6నెలలు	ఫిక్ ఎస్
27.	ఆదిలాబాదు జిల్లా పరిషత్ ఆఫీసు భవనమునకు [illegible]లింగ్ కంట్రాక్టర్ ఏర్పాటు చేయుటకు	5.00	0.15	275		

పిండిగిర్నీ యజమానుల ముఖాలకు మసి

మొరాదాబాద్, జూలై 2 (పి. టి. ఐ)

అగ్రహోదేశపరులైన జనం నిన్నరాత్రి రెండు పిండిగిర్నీలపై దాడి చేసి గోధుమ పిండిని లూటీచేసి తలా ఇంత పంచుకున్నారు

ఈ లూటీని ఆపడానికి ప్రయత్నించిన పోలీసు కానిస్టేబుళ్ళను జనంకొట్టి యూనిఫారాలను చింపివేశారు

అంతకు ముందు జనం పనికిరాని దాన్యాన్ని నింపిన బస్తాలను తీసుకు పోతున్న బండిని అటకాయించారు. ఈ దాన్యాన్ని పిండిచేసి గోధుమ పిండిలో కల్తిచేసి అమ్మతారని వారిఅనుమానం

ఈ సంఘటనలతర్వాత జనం పిండి గిర్నీల యజమానులను పట్టుకుని వారి ముఖాలకు మసిబూసి వీధులలో ఊరేగించారు. తర్వాత వారిని పోలీసులకు అప్పగించారు.

తపాలా కార్యాలయాల్లో ఎక్కువసేపు పని చేయిస్తున్నట్టు ఫిర్యాదు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, జూలై 2

తంతి - తపాలా కార్యాలయాలలో సిబ్బందిచేత ఎక్కువసేపు పనిచేయించుకొని దానికి తగిన పారితోషికాన్నికూడా చెల్లించడంలేదని, రైల్వేసమ్మె విషయమైన అనంతరం వివిధ ప్రభుత్వశాఖల వైఖరిలో ఒకవిధమైన మార్పువచ్చినట్లు కనిపిస్తున్నదని ఈ లెన్నేది విశ్వనాథం కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

మామూలు డ్యూటీ 8 గంటలుకాకుండా పని 8 గంటలు చేసినప్పటికీ ఓవర్ టైమ్ సౌకర్యాన్ని రద్దు చేసారనీ రాత్రివేళ పని చేసే పోస్టాఫీసులలో ఎక్కువసేపు పని చేయిస్తున్నారనీ, కొందరికి వారానికి ఒక రోజు సెలవుకూడా ఇవ్వడం లేదనీ శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

బొలారం విద్యార్థి నాయకుని అరెస్టు

హైదరాబాద్, జూలై 2

బస్సు ఛార్జీల హెచ్చింపు, అధిక ధరల పట్ల నిరసనగా నిన్నఉదయం బొలారంలో ఆందోళనం జరుపుతున్న ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ శంకరరెడ్డిని పోలీసులు అరెస్టు చేసారని పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వర్లు తెలియచేస్తున్నారు ఆ విద్యార్థిని పోలీసులు ఎక్కడకు తీసుకువెళ్ళినదీ తెలియడంలేదని అతనిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని ఆయన కోరారు.

మైలవరంవద్ద రాగికై వివరంగా పరిశీలన

నాగపూర్, జూలై 2 (పి.టి.ఐ)

ఆంధ్ర ప్రదేశ్‌లో రాగి ఖనిజం లభించే అవకాశాలను మైలవరంవద్ద రెండవసారి మరింత వివరంగా పరిశీలించే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

ఖనిజసంపద అన్వేషణ వ్యవహారాల కేంద్ర కార్పొరేషన్ ఆక్యాక్రమాన్ని నిర్వహిస్తుంది. ఆ ప్రాంతంలో సుమారు 10 లక్షల టన్నులమేర ముడిరాగి లభించగలదనీ, దానిలో 1 పాయింటు 7 శాతం రాగి ఉంటుందనీ తేలినట్లు నిన్న ఇక్కడి అధికారికంగా చెప్పారు.

గనుల శివ్వకం వ్యవహారాలలో కేంద్ర ప్రభుత్వ సంప్రదాయరీతిగా ఐ. ఎమ్. అగా, ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మాలకొండయ్య తదితర సీనియర్ అధికారుల మధ్య నిన్న ఇక్కడ జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆ నిర్ణయం గైకొన్నారు.

ఖనిజ సంపదను వెలికితీసే కార్యక్రమాన్ని ఖనిజసంపద అన్వేషణ కార్పొరేషన్‌కు అప్పగించారు రాగి ఉత్పత్తి బాధ్యతను ఆంధ్ర ప్రదేశ్‌లోని కార్పొరేషన్‌కు అప్పగించారు.

వెండి బదులు అలుమినియం రేకువేసి మిఠాయి అమ్మిన వ్యాపారస్తుడికి శిక్ష

నాగపూర్, జూలై 2 (పి.టి.ఐ)

"బర్ఫీ" మిఠాయిమీద వెండి రేకుకు బదులు అలుమినియం రేకువేసి అమ్మిన నేరానికి గాను ఒక వ్యాపారస్తుడికి ఇక్కడి జూడీషియల్ మేజిస్ట్రేట్ ఒక రోజు జైలు శిక్ష, 700 రూపాయల జరిమానా విధించారు.

ఈ వ్యాపారస్తుడు, ఆహార పదార్థాలను తనిఖీచేసే ఇన్‌స్పెక్టరుకో బర్ఫీ మీద అలుమినియం రేకు వేసి అమ్మాడు.

విశాఖ జిల్లాకు బియ్యం కోటా హెచ్చింపు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, జూలై 2

విశాఖపట్నం జిల్లాకు జూలైనెలకు ఇచ్చే బియ్యంకోటాను రెండు వందల టన్నులు పెంచారు.

కిందినెల 4800 టన్నులు మాత్రమే కేటాయించగా, ఈనెలలో 4500 టన్నుల బియ్యం కేటాయించారు.

చక్కెరకోటాను మట్టుకు 725టన్నుల నుండి 650 టన్నులకు తగ్గించారు.

గోధుమకోటాలో మార్పు లేదు.

నిడుబ్రోలువద్ద గుడ్స్‌బండి పట్టాలు తప్పిన సంఘటన

విజయవాడ జూలై 2(పి.టి.ఐ)

ఇక్కడికి సమీపంలోకల నిడుబ్రోలు వద్ద ఒక గూడ్స్ బండిను నిన్న సాయంత్రం పట్టాలు తప్పడంవల్ల విజయవాడ-మద్రాస్ మధ్య కొన్నిగంటలపాటు రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడినది.

నేటి తెలవారు జామున మూడుగంటల నుండి ఈ మార్గంపై రైళ్ళ సరాసరి రాకపోకలు పునరుద్ధరి పబడినవి ఈ సంఘటన కారణంగా నిన్నసాయంత్రం 6-25 గంటలకు ఇక్కడికి రావలసిన మద్రాసు హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ నేటి ఉదయం 6.05 గంటలకు చేరుకున్నది. మద్రాస్ టూటా ఎక్స్‌ప్రెస్ (ఏడుగంటలు) మద్రాస్ ఢిల్లీ జనతా (ఎడున్నర గంటలు) మద్రాస్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ (తొమ్మిది గంటలు) ఆలస్యంగా చేరినది మద్రాస్ ఢిల్లీ గూడ్స్ టంక్ (రెండున్నర గంటలు) మద్రాస్ హౌరా మెయిలు (రెండున్నర గంటలు) ఆలస్యంగా ప్రయాణం సాగించాయి.

డిసెంబర్‌లో ప్రపంచ హిందీ మహాసభ

నాగపూర్, జూలై 2 (పి.టి.ఐ)

ప్రపంచ హిందీ మహాసభ అక్టోబర్ 14 నాడు కాకుండా డిసెంబర్ 27 నాడు నాగపూర్‌లో జరుగుతుంది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాదంతోత్సవం చేస్తారు మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. జి. శివదే ఈ విషయం ప్రకటించారు ప్రధానికి అనుకూలంగా ఉండటానికి ఈ మార్పు తప్పనిసరి అయిందని ఆయన చెప్పారు

ఒక కప్పు లిప్టన్ హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ లో లభించును



వెరుపేరు దుయలుగంవారికికూడా దుంచేది, సువాసన మరియు చక్కదనము కలిసివచ్చేది లిప్టన్ హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ.

LHGC-13 TEL

గ్రామీణప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ శాఖలు ఏర్పాటు చేయాలని అభ్యర్థన

హైదరాబాద్, జూలై 2

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఇతోధికంగా శాఖలను నెలకొల్పవలసిందిగా కోరుతూ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమశేఖర్ మరి 11 మంది శాసనసభ్యులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ ఆర్. కే. తల్వార్‌కు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

తెలంగాణాలోని అన్ని జిల్లాకేంద్రాలలోనూ స్టేట్‌బ్యాంక్ శాఖల్ని నెలకొల్పాలనీ, జిల్లాకు ఐదుచొప్పున వ్యవసాయాభివృద్ధి కార్యాలయాల్ని ఏర్పాటు చేయాలని వరంగల్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కర్నూలు పట్టణాలలో ప్రాంతీయ కార్యాలయాలు స్థాపించాలని విజ్ఞాపన పత్రంలో కోరారు.

జగజీవనరామ్ పోలెండ్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 2 (పి.టి.ఐ)

పోలెండ్, చెకోస్లవాకియాలో తొమ్మిది రోజుల సుహృద్భావ పర్యటన నిమిత్తం రక్షణమంత్రి శ్రీ జగజీవనరామ్ నిన్న బొంబాయి మీదుగా ప్రయాణమై వెళ్లారు.

విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీరామ్ ఆ రెండు దేశాలతోను భారత దేశానికి సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో సన్నిహితమైన స్నేహ సంబంధాలు ఉన్నాయని అన్నారు.

ఈ దేశాలలో పర్యటనకు వెళ్లిన భారత రక్షణ మంత్రులలో శ్రీ జగజీవనరామ్ మొదటి వారు బొంబాయినుండి నేటితెల్లవారు జామున ఆయన బయల్దేరి వెళ్లారు

1. టెండరు షెడ్యూళ్ళకు దరఖాస్తులు 15.7.74వ తేదీవరకు స్వీకరింపబడును
2. టెండరు షెడ్యూళ్ళు 18-7-74వ తేదీన కార్యాలయపు వేళల్లో పొందవచ్చును పై కాలమ్ నెం (3) మరియు (4) లో తెల్పిన పైకాన్ని చలానాగా చెల్లించి తెల్పిన విధంగా హెడ్ ఆఫ్ ఎకౌంట్‌కు చెల్లించాలి.
3. టెండర్లు 20.7.74వ తేదీ మధ్యాహ్నం 3.00గంటలవరకు స్వీకరింపబడును. మరియు అదేరోజున సాయంత్రం 4.00 గంటలకు కంట్రాక్టరు లేదా వారి డిప్యూటీల సమక్షంలో తెరువబడును.

జిల్లా పరిషత్ హెడ్ ఆఫ్ ఎకౌంట్	సేల్స్ టాక్స్ 0.40 సేల్స్‌టాక్స్
3. డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్	
ii) డిపాజిట్స్ నాట్ బేరింగ్ ఇంట్రస్ట్ 847-డిపాజిట్స్ ఆఫ్ లోకల్‌ఫండ్	(ii) రెసిట్ అండర్ ది స్టేట్ సేల్స్ టాక్స్ ఎకౌంట్
(i) పంచాయత్ బాడీస్ ఫండ్	iv ఇతర రసీదులు
(iii) జిల్లా పరిషత్ ఫండ్	
(i) అదర్ ఫండ్.	

టి. శేషయ్యశాస్త్రి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
జిల్లా పరిషత్, ఆదిలాబాద్

Printed by K. N. Pattabhiram & A. for the Proprietors of The Deccan Chronicle Press 16 Sardar Patel Road Secunderabad Managing Editor [illegible] Nandagiri Hill [illegible] for Guru Sastry.

మీకు నమ్మకంగా తెలియదా?



మీరు కొంటున్నది జెనిత్ పైప్ మాత్రమే గాని చౌకగా లభించే దాని అనుకరణ కాదని మీరు నిర్ధారణగా తెలుసుకునేందుకు పైప్ పై జెనిత్ మార్క్ కోసం చూడండి

అలా చూడడం వలన మీకే లాభం. అసలైన జెనిత్ పైప్‌లను మీరు కొంటున్నారంటే అంతర్జాతీయ ప్రమాణాలననుసరించి తయారు కాబడి, 45 విదేశాలకు ఎగుమతి చేయబడే స్టీల్ పైప్‌లను మీరు కొంటున్నారన్నమాట. అవి మామూలు పరిస్థితులలో చిరకాలం మన్నేవి, దృఢమైనవి, సమర్థత గలవి, అక్కడక్కడ లోపాలు లేకుండా సరిసమానమైన మందము గలవి. వ్యవసాయ, పారిశ్రామిక మరియు నిర్మాణ వ్యవస్థలలోని అవసరాలన్నింటికీ ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడేది—జెనిత్.

జెనిత్ స్టీల్ పైప్స్ లిమిటెడ్
195, చర్చ్‌గేట్ రిక్లమేషన్,
బొంబాయి-400 020.
ఫోన్: 294445 గ్రామ్స్: ZENPIPES
టెలెక్స్: 011-2458